ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

మంగళవారం 4-11-2025 పేజీలు : 12




## ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఆహ్వానం



హైదరాబాద్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) : కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు అక్షయ పాత్ర ఫౌండేషన్ ముందుకు వచ్చింది. సోమవారం ఉదయం అక్షయ పాత్ర పౌండేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిశారు. నవంబర్ 14వ తేదీన కొడంగల్‌లో నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ కిచెన్ ప్రారంభోత్సవానికి రావాలని ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు కొడంగల్ సమీపంలోని ఎన్కేపల్లిలో రెండెకరాల విస్తీర్ణంలో అక్షయ పాత్ర ఫౌండేషన్ గ్రీన్ ఫీల్డ్ కిచెన్ నిర్మించనుంది. గ్రీన్ ఫీల్డ్ కిచెన్‌లో వండిన భోజనాన్ని నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనానికి ఒక్కో విద్యార్థికి రూ.7 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. నాణ్యమైన భోజనం తయారు చేసి అందించేందుకు అక్షయ ఫౌండేషన్ దాదాపు రూ.25 వరకు ఖర్చు పెడుతుంది. ప్రభుత్వం చెల్లించే నిధులకు అదనంగా అయ్యే ఖర్చును అక్షయ పాత్ర ఫౌండేషన్ భరిస్తుంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) నిధుల సాయంతో ఈ పథకం అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. గత ఏడాది డిసెంబర్ నుంచి ఈ నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు బ్రేక్ పాస్ట్ అందించే పథకం విజయవంతంగా అమలవుతుంది. 312 పాఠశాలల్లో దాదాపు 28 వేల మంది విద్యార్థులకు ప్రతి రోజు ఉదయాన్నే అల్పాహారం అందిస్తున్నారు. అన్ని గ్రామాల్లో పిల్లలు, తల్లిదండ్రుల నుంచి ఈ పథకానికి మంచి స్పందన వచ్చింది. ఈ పథకం దేశంలోనే అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

### రెండేళ్లలో మన్నెవారిపల్లి

## ఎస్ ఎల్ బి సి టన్నల్ పనులను పూర్తి చేస్తాం

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ఆగిన పనులను పునర్ ప్రారంభించేందుకు అత్యాధునిక ఏరియల్ ఎలక్ట్రో మాగ్నెటిక్ సర్వే ప్రారంభించిన సీఎం మంత్రులు - ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎస్ఎల్బీసీ పనులు పూర్తి చేస్తాం**

**పాలమూరు నల్గొండ జిల్లాలకు సాగు తాగు నీరు అందించడమే ప్రభుత్వం ముఖ్య లక్ష్యం**

**తుఫాను వర్షాల - ముప్పుకు గురైన తాండలను ఆదుకుంటాం**

అచ్చంపేట నవంబర్ 3 ( విజన్ ఆంధ్ర) : రాబోయే రెండేళ్లలో ఎస్ ఎల్ బి సి టన్నల్ పనులను పూర్తి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి అన్నారు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని మన్నె వారిపల్లి దగ్గర ఆగిన ఎస్ ఎల్ బి సి పనులను పునర్ ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు ఉత్త కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అధికారులతో కలిసి ఎలక్ట్రోల్ ఏరియల్ సర్వేను ముఖ్యమంత్రి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983లో మంజూరైన ఎస్ ఎల్ బి సి 2004 2005 సంవత్సరంలో 2000 కోట్ల అంచనా తో పనులు ప్రారంభమయ్యాయి టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల అధికారంలో ఉండి ఈ ప్రాజెక్టును పూర్తి చేయలేదని అన్నారు ముఖ్యమంత్రి గా ఉన్న కేసీఆర్ హరీష్ రావు పాలములు నల్గొండ జిల్లాలకు తీరిన అన్యాయం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు 42 కిలోమీటర్లు ఉన్న ఎస్ఎల్బీసీ పనులు కేవలం మీటర్లు 9.8 మాత్రమే కేసీఆర్ ప్రభుత్వం



చేపట్టిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు నెలలు పనులను కొనసాగించే క్రమంలో ఎస్ ఎల్ బి సి టనల్ కూలిపోయి పనులు ఆగిపోయి ఎనిమిది మంది కార్మికులు కూడా చనిపోయారని అన్నారు అత్యాధునిక ఏరియల్ ఎలక్ట్రో మాగ్నెటిక్ ద్వారా సర్వే చేస్తే 800 మీటర్ల నుంచి 1000 మీటర్ల లోపల వరకు ఉన్న పరిస్థితులను అంచనా వేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు ఎస్ఎల్బిసి పనులు పూర్తిస్థాయిలో చెప్పేటందుకు ఏరియల్ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు

5 పేజీలో...

## జిల్లాల్లో చేప విత్తనాల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించిన...రాష్ట పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

9 పేజీలో...

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

- చేగూర్ సహకార సంఘం చైర్మన్ గొర్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం.

9 పేజీలో...

## బోథ్ నూతన సీఐగా డి.గురుస్వామి బాధ్యతల స్వీకరణ



గంజాయి గుడుంబా లాంటి అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా రూపుమాపాలని సూచించిన జిల్లా ఎస్పీ

సిబ్బంది పనితీరు, పోలీస్ స్టేషన్ల నిర్వాహన సక్రమంగా జరగాలని సూచన

8 పేజీలో...

## అవగాహన లేక క్యాన్సర్ భారిన ప్రజలు

7 పేజీలో...

## ఉత్సాహంగా సాగిన పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

క్రికెట్ మ్యాచును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

విజేతగా నిలిచిన పోలీస్ టీం

10 పేజీలో...

## జాగృతి జనం బాట, ఆదిలాబాద్ జిల్లా



బీఆర్ఎస్ హాయంలో 2 వేల కోట్లు ఖర్చు చేసింది.

కాంగ్రెస్ ఈ బడ్జెట్ లో పెట్టిన రూ. 179 కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్ట్ పూర్తవుతుంది.

పత్తి రైతుల సమస్య, చనాకా కొరటా అంశాలపై బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదు.

కాంగ్రెస్, బీజేపీ ల మధ్య పక్కా మ్యాచ్ ఫిక్సింగ్ నడుస్తోంది.

-జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

చనాకా కొరాటా ప్రాజెక్ట్ సందర్శన

3 పేజీలో...

## పెండింగ్ -ఫీజు రీయింబర్స్ మెంట్స్ -స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి వినతిపత్రం అందజేత

-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

### అనారోగ్యంతో అసువులు బాసిన ఎస్ లక్ష్మయ్య

# బాధిత కుటుంబానికి 80.000 వేలు ఆర్థిక సహాయం



(బల్మూర్) అచ్చంపేట నవంబర్ 3 ( విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూలు జిల్లా బల్మూర్ మండలంలోని రామాజీ పల్లి గ్రామానికి చెందిన ఎస్ లక్ష్మయ్య(47) ప్రైవేటు పాఠశాలలో టీచర్ గా పని చేసేవాడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు అనధికాలంలోనే అసువులు భాషడు దింతో ఆ కుటుంబం వీధిన పడింది 1994 -95 10వ తరగతి బ్యాచ్ కి చెందిన లక్ష్మయ్య బల్మూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్నాడు తోటీ స్నేహితులంతా ఉదార సోభావంతో మన స్నేహం ఆధ్వర్యంలో లక్ష్మయ్య కుటుంబానికి 80 వేల రూపాయలు

**అందజేసిన తోటి స్నేహితులు లక్ష్మయ్య కుటుంబానికి బాసటగా నిలిచిన మన స్నేహం మిత్రులు**

జమ చేసి ఆదివారం స్నేహితులు అంత కలిసి భార్యా పిల్లలకు ఆర్థిక సహాయంగా అందజేశారు ఇందులో భాగంగా లక్ష్మయ్య కూతురు పేరు మీద 50 వేల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేసి కూతురు భార్యకు చెక్కు అందజేశారు లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో తోటి స్నేహితునికి మా వంతు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడంతో లక్ష్మయ్య కుటుంబానికి బాసటగా నిలిచారు ఈ సందర్భంగా మన స్నేహం మిత్రులందరినీ పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో మన స్నేహం మిత్రులు కరీం రెడ్డి శ్యామ్ సుందర్ శ్రీశైలం వెంకటస్వామి షబ్బీర్ మల్లేష్ చంద్రశేఖర్ లక్ష్మీప్రసాద్ మల్లయ్య నిరంజన్ కర్ణయ్య వెంకటయ్య తోపాటు 1994- 95 బ్యాచ్ కు చెందిన స్నేహితులు మిత్రురాలు అందరూ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చాడ



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 3 : గత నెల 29వ తేదీన సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మల్లంపల్లి గొల్లపల్లి ధర్నతి వాగులో ఉధృతి అంచనా వేయలేక కొట్టకపోయిన మల్లంపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి రామకృష్ణ,అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన మ్యాక ఉమా కుమార్తే అల్లుడు కల్పన ప్రణయ్ మెతుకులపల్లి గ్రామ సమీపంలో గల వాగులో కొట్టుకుపోయిన కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా అంతకుముందు పుల్లూరి లలిత రమేష్ కుమారుడు,కళావతి భర్త రామకృష్ణ గల్లంతైన వాగు వద్ద చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించిలో లెవెల్ బ్రిడ్జిల వద్ద హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మించి ఇలాంటి ప్రమాదాలను నివారించాలి అని మృతిచెందిన రామకృష్ణ కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ పరామర్శలో సిపిఐ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాగిరి సత్యనారాయణ,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్,హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ నాయకులు చాడ శ్రీదర్ రెడ్డి,బత్తుల బాబు,సిపిఐ నాయకులు అయిలేని మల్లారెడ్డి,గంగయ్య,సిద్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహా పడిపూజ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన అయ్యప్ప స్వాములు



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్03(విజన్ ఆంధ్ర)బీ మండలంలోని బట్టుగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఇష్టకామేశ్వర స్వామి ఆశీస్సులతో శ్రీ హరిహరసూత అయ్యప్ప స్వామి సన్నిధిలో ఈనెల 05న జరగనున్న అయ్యప్ప మహా పడిపూజను విజయవంతం చేయాలని పూజ నిర్వాహకులు కూన్ రెడ్డి గోవింద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ రామారావు గురుస్వామి మెయిల్ శాంతి చేతు చేతుల మీదుగా, సంగీత సర్వనిధి నేషనల్ అవార్డు గ్రహీత రాజేష్ గురుస్వామి చే పడిపూజ కార్యక్రమం జరుగుతుందన్నారు. గ్రామంలో గత తొమ్మిది సంవత్సరాలుగా శ్రీ హరిహరసూత అయ్యప్ప స్వామి ప్రతిష్ట నుంచి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి పరిసర ప్రాంతాల నుంచి అయ్యప్ప ఆంజనేయ శివ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని పడిపూజ మహా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే శ్రీశ్రీశ్రీ హరిహర సూత అయ్యప్ప స్వామి మహా పడిపూజలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి స్వాములకు అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి అనంతశర్మ స్వాములు గాలి సైదిరెడ్డి ప్రతి ప్రభాకర్ రెడ్డి ముత్యాలు రెడ్డి శంకర్ సత్యనారాయణ రెడ్డి నక్క రామాంజి రెడ్డి విజేందర్ రెడ్డి శంకర్ రెడ్డి వెంకట్ రెడ్డి గాలి లింగారెడ్డి దేశ్ కుమార్ శ్రీరాములు అశోక్ శంకర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.....

# ఎకరానికి 10 క్వింటాళ్ల సోయా కొనుగోలు చేయాలి -ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 03, (విజన్ ఆంధ్ర) : రైతులు పండించిన సోయా పంటను ఎకరానికి 7.6 క్వింటాళ్లు కొనుగోలు చేస్తున్నారని, దాన్ని 10 క్వింటాలు కొనుగోలు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం సోయా కొనుగోలు కేంద్రాన్నీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోళ్లను ఎకరానికి పది క్వింటాలకు పెంచాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఫోన్ చేసి రైతుల సమస్యలను విన్నవించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సమస్యలను మానవతా దృక్పథంతో ఆలోచిస్తూ పంటలను ప్రభుత్వాలు మద్దత్తు ధర కు కొనుగోలు చేయాలని కోరారు. గతంలో అధికారంలో ఉన్న నాయకులు అప్పుడు రైతులను పట్టించుకోలేదని, ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినందుకు ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి, అటు కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి అధ్యక్షులు అద్ది బోజారెడ్డి, మార్కెట్ అధికారి ప్రవీణ్ నాయకులు దయాకర్. అశోక్ రెడ్డి. లాలామున్నా, దశరథ్.గంట సురేష్. విశాల్.ఆకుల ప్రవీణ్. శివ పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

చిన్నంబావి నవంబర్ 03:(విజన్ఆంధ్ర) : చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఏవి స్వాతి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల సహాయంతో ప్రతి సంవత్సరం ఆరు నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈ సంవత్సరం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును మండలంలోని అన్ని గ్రామాలలో పశు వైద్య బృందాలు ప్రతి గ్రామాన్ని సందర్శించి మూడు నెలల వయస్సు దాటిన గేదె జాతి మరియు గోజాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఇస్తున్నామన్నారు. గాలికుంటు వ్యాధి ఒక అంటూ వ్యాధి అని ఇది పేకర్నో వైరస్ వలన సోకుతుంది అన్నారు. మన రాష్ట్రంలో ఎక్కువగా ఓ,ఏ,ఏఎస్ఐఏ-1 అనే స్ట్రెయిన్స్ వలన సంభవిస్తుంది. ఈ వ్యాధి సోకడం వలన మరణాల శాతం ఎక్కువ ఉంటుందన్నారు. పశువుల్లో ఉత్పాదకశక్తి,పునరుత్పత్తిశక్తి సామర్థ్యం కుంటుపడుతుంది. ఈ వ్యాధి తీవ్రత దేశవాళి పశువుల్లో కంటే సంకరజాతి పశువుల్లో ఎక్కువగా ఉంటుంది. మార్చి,



ఏప్రిల్,ఆగస్టు,సెప్టెంబర్ మాసాలలో ఎక్కువగా ఈ వ్యాధి వస్తుంది అన్నారు. ఈ వ్యాధి సంభవిస్తే పాడిరైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం జరుగుతుందన్నారు. కాబట్టి పాడి రైతులు ఈ వ్యాధి సోకినట్లయితే గుర్తించవలసిన లక్షణాలు శరీర ఉష్ణోగ్రత 104లీ నుండి 106లీఫారన్ హిట్స్ పెరిగి పశువులు నీరసించిపోతాయి. అలాగే నోరు మరియు గిట్టల మధ్యన బొబ్బలు ఏర్పడి అవి 24 గంటల్లో చితికిపోయి పొక్కులు మరియు పుండ్లు లాగా మారి నొప్పివలన పశువులు మేత,నీరు తీసుకోక నీరసంతో చనిపోతాయి. నోటి నుంచి చొంగ కారుతుంది. పాలు దిగబడి గణనీయంగా తగ్గిపోతుంది. గిట్టలో పుండ్ల వలన ఎద్దులు వ్యవసాయ పనులు చేయలేవు. వ్యాధి సోకిన ఆవులు,గేదెల పాలు తాగిన దూడలు కూడా మరణించే అవకాశం ఉంటాయి కాబట్టి వీటికి నివారణ చర్యలు పశువుల పాకలను శుభ్రంగా ఉంచాలి. నాలుగు నెలల వయసు దాటిన దూడలకు మరియు పెద్ద పశువులకు,చూడిపశువులకు ఏడాదికి రెండుసార్లు అనగా ఆరు నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి. అలాగే వ్యాధి సోకినా పశువులను వేరు చేసి పుండ్లను పొటాషియం పరమాంగనేట్ ద్రావణంలో కడిగి నోటి పుండ్లకు బోరో గ్లిజరిన్ పూయాలి. వెంటనే సమీప హర్ష వైద్యుని సంప్రదించి చికిత్స అందించాలని పాడి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఏవి స్వాతి తో పాటుగా గంగరాజు లైవ్ స్టాక్ అసిస్టెంట్,ఎండి. ఖుద్రాతుల్లాకాన్, వెంకటస్వామి,రాజు ఆఫీస్ సబార్డినేట్స్,మద్దిలేటి,రాజు గోపాలమిత్రలు, సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ కాలేజీల బంద్‌కు సంపూర్ణ మద్దతు

## - బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య



గద్వాల నవంబర్ 3 (విజిట్ ఆంధ్ర) గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఎస్ వి.ఎం డిగ్రీ కాలేజీ దగ్గర ప్రైవేటు కాలేజీ యాజమాన్యంకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు ప్రయివేట్ కాలేజీ యజమాన్యాలు ఇచ్చిన బంద్‌కు జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ వి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 15 లక్షల మంది విద్యార్థులకు 8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వం బకాయిలు విడుదల చేయాలని బిఆర్ఎస్వీ తరుపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. విద్యా సంస్థలకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి చెల్లిస్తాం అంటూ హామీ ఇచ్చి మోసం చేశారు ప్రభుత్వం రీయంబర్స్ మెంట్ చెల్లించక పోవడంతో విద్యార్థులు టీసీలు సర్టిఫికెట్స్ కొరకు ఆస్తులు తాకట్టుపెట్టి తీసుకున్నారు ప్రభుత్వం నుంచి రీయంబర్స్ మెంట్ నిధులు విడుదల కాకపోవటంతో యాజమాన్యాలు ఫైనాన్స్ లో డబ్బులు తెచ్చి ఉద్యోగులకు జీతాలు ఇచ్చారు. ఫీజు రియంబర్స్మెంట్ అడుగుతున్నారని కక్ష పెట్టుకొని ప్రైవేటు కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న 1.5 లక్షల మంది సిబ్బంది ఇబ్బందులకు గురియావుతున్నారు కాబట్టి విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ఫీజు రీయంబర్స్ మెంట్ నిధుల విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసే వరకు ప్రైవేటు కాలేజీ యాజమాన్యంనకు సంపూర్ణంగా మద్దతు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎం సంస్థ అధినేత నారాయణ గౌడ్, ఎల్ఎన్ఆర్ సంస్థ అధినేత భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి ఫ్యాకల్టీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలికి ఆర్థిక సాయం



తరిగొప్పుల నవంబర్03( విజన్ ఆంధ్ర ) జనగామ జిల్లా తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన అంకం స్వాతి వాళ్ళ అమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న తనతో చదువుకున్న,పదవ తరగతి 2003,2004 స్నేహితులు అందరూ 21 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉ ంటామని తెలిపారు, స్నేహితురాలు స్వాతి మాట్లాడుతూ నా మిత్రులు అందించిన సహాయం నాకు ఎప్పటికీ మరువలేనిది అని ఆపదలో నాకు అండగా మీరు ఉండడం ఒక ధైర్యాన్ని ఇచ్చారు, నాకు సహకారాలు అందించిన మిత్రులందరికీ రుణపడి ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పింగిలి వేణుగోపాల్ రెడ్డి,బుంగి కార్తీక్,చిలువేరు మహేందర్, నేతల సంపత్,గాలి శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు

# మొంధాతుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన తెలుగుదేశం నాయకులు

## దెబ్బతిన్నవ్రతియకరాకు30వేలరూపాయల నష్టపరిహారం అందించాలి

## పాలేరునియోజకవర్గబాధ్యులుకొండబాలకరుణాకర్



నేలకొండపల్లి నవంబర్ 3 విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఇటీవల తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను పాలేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కొండ బాల కరుణాకర్ సోమవారం పరిశీలించారు. పాలేరు నది పరివాహక ప్రాంతమైన నేలకొండపల్లి మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలోని ఇసుక మేటలతో నిండిన పొలాలను పరిశీలించారు. గత నాలుగురోజుల క్రితం భీభత్సం సృష్టించిన మొంధా తుఫానుకి దెబ్బతిన్న , పత్తి , వరి, మిరప, మొక్కజొన్న తదితర పంటలు తుఫాను కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నాయని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అందుకే పంటలను పరిశీలించేందుకు వచ్చినట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా కొండ బాల కరుణాకర్ మాట్లాడుతూనష్ట పోయిన ప్రతి యకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆరు గాలం కష్టపడి చేతికొచ్చిన పంటలు నీటి పాలు కావటంతో రైతులు తెలుగుదేశం నాయకులకు వారి సమస్యలు చెప్పుకొని కంటతడి పెట్టారని ఆయన చెప్పారు. మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేలా చూస్తామని ఆయన చెప్పారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టి కి తీసుక వెళ్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్. కమిటీ మాజీ చైర్మన్ సూరపనేని రామక్రిష్ణ , నాయకులు అరెకల్ల కొండలరావు , గడిపూడి వెంకటేశ్వర్లు, నల్లమాస మల్లయ్య , నల్లమోతు సత్యనారాయణ , అక్కినేని నాగేశ్వరరావు , వీసం శ్రీనివాస్ , కోలేటి మస్తాన్ రావు , రామచంద్రాపురం మాజీ సర్పంచ్ దుద్దేల గోపాలరావు గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని బడేమియా , మల్లెంపాటి లహరిన్ , ఎర్రారవి , వీరబాబు , తదితరులు పాల్గొన్నారు తదుపరి భైరవుని పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ పార్టీ బిసి సెల్ రాష్ట్ర నాయకుడు నూకాహనుమంతరావు ఇటీవల మోకాలు ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలిసి వారిని పరామర్శించారు. బోదులబండ గ్రామ నాయకులు తాటి కొండనాగేశ్వరరావు డెంగ్యూ జ్వరంతో బాధపడుతుంటే వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు ఆయనత్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా కర్లపూడి,ఫిరంగి వార్ల నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న టి ఎన్ జి ఓ ఎస్ రాష్ట్ర కార్యదర్శి జమ్మి జైపాల్



నేలకొండపల్లి నవంబర్3 విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఖమ్మం బైపాస్ రోడ్ నందు గల స్థానిక అశోక ఫంక్షన్ హాల్ లో జరిగిన కర్లపూడి, రిటైర్డ్ ఉద్యోగి ఫిరంగి వెంకటేశ్వర్లు కుమారుడి నిశ్చయ తాంబూలాల కార్యక్రమ ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి టి ఎన్ జి ఓ ఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జమ్మి జైపాల్ దమళ్ళ సత్యం, మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు, ఫిరంగి రాములు, కొప్పుల హనుమంతరావు, చింతమల్ల ఉపేందర్, రాజారావు. తదితరులు పాల్గొని నూతన జంటను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# జాగృతి జనం బాట, ఆదిలాబాద్ జిల్లా

...మొదటి పేజీ తరువాయి...

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 03, (విజన్ ఆంధ్ర) : కవిత కామెంట్స్ మనం ఇప్పుడు కొరాటా గ్రామంలో మనం ఉన్నాం. ఆదిలాబాద్ జిల్లాలోని రైతులకు 50 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చేందుకు ఈ ప్రాజెక్ట్ కడతామని నాలుగు దశాబ్దాలు కాలయాపన చేశారు. కాంగ్రెస్, టీడీపీ లు ఈ ప్రాజెక్ట్ పేరు చెప్పి ఓట్లు దండుకున్నాయి. కానీ బీఆర్ఎస్ వచ్చాక చనఖా, కొరాటా ప్రాజెక్ట్ ను 90 శాతం పూర్తి చేసుకున్నాం. ఈ ప్రాజెక్ట్ ఆపరేషన్స్ కూడా జరుగుతున్నాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండేళ్లలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. కాంగ్రెస్ రైతుల విషయంలో చిత్తశుద్ధితో ఉండి ఉంటే కనీసం ఏటా 10 వేల ఎకరాలకైనా నీళ్లు వచ్చేవి. ప్రాజెక్ట్ కు సంబంధించి గతేడాది 72 కోట్లు, ఈ ఏడాది రూ. 179 కోట్లు బడ్జెట్ లో పెట్టారు. కానీ ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయలేదు. బడ్జెట్ లో పెట్టి రైతులను మభ్య పెట్టటం దేనికని అడుగుతున్నా? 90 శాతం పూర్తైన ప్రాజెక్ట్ ను మరో పది శాతం పూర్తి చేయలేరా?

ప్రాజెక్ట్ కోసం తీసిన కాల్వల్లో ఓవర్ ఫ్లో అయి పంటలు పాడవుతున్న పరిస్థితి ఉంది. కొరటా గ్రామంలో నిర్వాసితులు 213 మంది ఉన్నారు. వాళ్లకు పరిహారం ఇవ్వాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రయత్నం వచ్చాక కనీసం వాళ్లకు పరిహారం ఇచ్చే పని కూడా చేయలే. మహారాష్ట్ర వైపు ఉన్న చనాఖా గ్రామంలో 1500 ఎకరాల భూ సేకరణ మిగిలి ఉంది. ఇక్కడ ఉన్నది బీజేపీ ఎమ్మెల్యే, మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వమే ఉంది. ఆయన ఎందుకు అక్కడి ప్రభుత్వాన్ని ఒప్పించి భూ సేకరణ చేయించటం లేదు. మహారాష్ట్ర వైపు రిటైనింగ్ వాల్ కట్టారు. మన వైపు కూడా కట్టాలని రైతులు కోరుతున్నారు. ఇది రాజకీయాలు చేయాల్సిన అంశం కాదు. పార్టీలకు అతీతంగా రైతులకు మేలు చేయాల్సిన అవసరముంది. అసలే రైతులు ప్రకృతి వైపరీత్యాలు, ఇతర ఇబ్బందుల కారణంగా నష్టపోతున్నారు. ఈ ప్రాజెక్ట్ విషయంలో కాంగ్రెస్ నిర్లక్ష్యానికి నిరసనగా ఇక్కడే మేము వంటలు చేసుకున్నాం. తెలంగాణ ఉద్యమంలో వంట వార్పు కార్యక్రమం ద్వారా కాంగ్రెస్‌కు నిరసన తెలిపినట్లే...ఇప్పుడు నిరసన తెలుపుతున్నాం. ప్రాణహిత– చెవెళ్ల రీ డిజైన్ చేసుకున్నందుకే ఆదిలాబాద్ కు నీళ్ల కోసం చనఖా–కొరటా ప్రాజెక్ట్ డిజైన్ చేశారు. ఇందుకోసం బీఆర్ఎస్ ప్రభుత్వమే రూ. 2 వేల కోట్లు మంజూరు చేసింది. బీఆర్ఎస్ లో ప్రభుత్వంలో జరిగిన మంచిని మంచి...చెడును చెడు అని చెబుతా. ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏనుగు ఎల్లింది. తోక చిక్కింది. వీళ్లు బడ్జెట్ లో పెట్టిన రూ. 179 కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్ట్ పూర్తవుతుంది. ఈ జిల్లాలో పరిణామాలు చూస్తుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. ఈ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే బీజేపీ పక్ష నేత కూడా రాష్ట్రంలో అన్ని అంశాలపై మాట్లాడాల్సిన ఆయన ఎందుకు ఈ ప్రాజెక్ట్ కోసం మాట్లాడటం లేదు. ప్రాణహిత– చెవేళ్ల రీడిజైన్ కారణంగానే ఆదిలాబాద్ లో పలు ప్రాజెక్ట్ లు డిజైన్ చేసుకున్నాం. అందులో భాగంగానే 90 శాతం పూర్తైన ప్రాజెక్ట్ ను 10 శాతం కంప్లీట్ చేస్తలేరు. అంటే ఇది రైతులకు కాంగ్రెస్ చేస్తున్న అన్యాయం. గతంలో ప్రాణహిత–చెవేళ్లను కాంగ్రెస్ పార్టీ ఏటీఎంలా వాడుకుంది. కాల్వలకు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చి ఆంధ్రా కాంట్రాక్టర్ల జేబులు నింపింది. తెలంగాణ వచ్చాక ప్రాజెక్ట్ రీ డిజైన్ చేసుకున్నాం. తుమ్మడి హెట్టి వద్ద ప్రాజెక్ట్ సరికాదు అని నిపుణులతో మాట్లాడితే చెప్పారు. అందుకే తుమ్మిడి హెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్ట్ ను మార్చటం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తుమ్మిడి హెట్టి వద్ద కడతామని చెబుతోంది. రెండేళ్లు అయిన సరే ఎందుకు కట్టలేదు. బీఆర్ఎస్ కట్టిన ప్రాజెక్ట్ అని దాన్ని పూర్తి చేయకపోవటమంటే రైతులకు అన్యాయం చేసినట్లే.



# ప్రత్యేక పూజలు

## - ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

## - ఘన స్వాగతం పలికిన ఈవో శీనా నాయక్

విజయవాడ, నవంబర్ 2 (విజన్ ఆంధ్ర): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి సోమవారం విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. మంత్రి రాక సందర్భంగా, ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ గారు నేతృత్వంలో ఆలయ అధికారులు, అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు.

అనంతరం, మంత్రి సంధ్యారాణి, ఆమె కుటుంబ సభ్యులు దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దర్శనానంతరం, ఆలయ వేద పండితులు, ప్రధాన అర్చకులు మంత్రికి వేద ఆశీర్వచనం అందజేశారు. ఈవో శీనా నాయక్ గారు మరియు ఇతర అధికారులు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రాలు మరియు జ్ఞాపికను మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్టిపుల్ కౌన్సిల్ పి. ఆర్. ఓ. గా లయన్ కన్నా పరశురాములు



జనగామ నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ఉన్న ఎనిమిది లయన్స్ జిల్లాల కూటమి 320 మల్టిపుల్ కౌన్సిల్ పి. ఆర్. ఓ. గా పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశురాములు నియమితులయ్యారు. ఈ మేరకు మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ టి. రాజేంద్ర ప్రసాద్ కన్నా కు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీస్ మల్టిపుల్ జిల్లా చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తు, సంస్థ ప్రతిష్ఠ ప్రాభవం పెరుగుదల విషయంలో సహకరించాలని కోరుతూ మెయిల్ ద్వారా నియామక పత్రం పంపారు. తనకు మల్టిపుల్ పి ఆర్ ఓ బాధ్యతలు అప్పగించిన చైర్మన్ కు కన్నా కృతజ్ఞతలు తెలిపారు. 2022-23 లో 320ఎఫ్ జిల్లా గవర్నర్ గా పని చేసి ఉత్తమ జిల్లా గవర్నర్ గా రాణించిన లయన్ కన్న పరశురాములు 1984-85 లో లయన్స్ వసుదైక కుటుంబం లో చేరిన నాటి నుడి సంస్థ పురోభివృద్ధిలో భాగస్వామి గా ఎదిగారు. 1992 లో లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గా ఎన్నికైన నాటి నుండి మొదలైన నాయకత్వ ప్రస్థానం జోన్ చైర్మన్ గా, రీజియన్ చైర్మన్ గా, జిల్లా పి ఆర్. ఓ. గా విస్తరణ చైర్మన్ గా, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి గా పనిచేసి ప్రశంసలు అందుకున్నారు. జిల్లాలో ఏ బాధ్యత ఇచ్చినా పని చేస్తూ కన్నా అందరివాడుగా ఎదుగుతూ ఒదిగి ఉండి అందరి అభిమానం చూరగొని 2020 లో సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ గా ఎన్నికయ్యారు. తాను జిల్లా గవర్నర్ గా పని చేసిన 2022-23 లో 64 మంది క్లబ్ అధ్యక్షులు, వంద శాతం రీజియన్ చైర్మన్ లు జోన్ చైర్మన్ లు జిల్లా సెక్రటేరియట్ టీం సభ్యులు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎక్సెలెన్స్ అవార్డు పొందారు. ఎల్ సి ఐ ఎఫ్ నిధికి 46 వేల అమెరికన్ డాలర్ల విరాళాలు సేకరించి పంపారు. 9 నూతన క్లబ్ లు విస్తరించి 305 నికర మెంబర్షిప్ గ్రోత్ తో జిల్లాను పురోభివృద్ధివైపు నడిపించిన నాయకుడని జిల్లాలో పేరు సముపార్జించారు. ఈ సందర్భంగా లయన్ కన్న పరశురాములు కు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# తహసిల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

## తహసీల్దారుకు వినతిపత్రం అందజేత

## తక్షణ సహాయం అందించాలని డిమాండ్

## తాటికొండ సీతయ్య




తుంగతుర్తి నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) మొంథా మార్కెట్ తుఫాన్ కారణంగా మండల వ్యాప్తంగా వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య తెలిపారు. మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టి, తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ, వరి పంటలు నీటమునిగి నాశనమయ్యాయని. పత్తి పొలాలు నేలకొరిగిపోయాయని. రైతులు తీవ్ర ఆర్థిక కష్టాల్లో ఉన్నారని. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరైన నష్టపరిహారం అందించాలని అన్నారు. ఎకరాకు వరి పంటకు రూ. 25 వేల రూపాయలు, పత్తి పంటకు రూ. 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా కాంటా వేసి మద్దతు ధర చెల్లించాలని కోరారు. తుఫాన్ కారణంగా గుంటలు పడిన, తెగిపోయిన రహదారులను వెంటనే రిపేరు చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దొంగరి శ్రీనివాస్, గుండగాని దుర్గయ్య, కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, రాములు, సోమన్న, దూదిగాని లింగయ్య, వీరోజీ, మహేందర్, భాస్కర్, వెంకటేష్, సాయికిరణ్, పెద్దోవెంకటేష్, సమ్మద్ పాషా, నరేష్ నాయక్, అలిజార్ తదితరులు పాల్గొన్నారు. పలు గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గద్వాల పట్టణంలో షేరెల్లి వీధికి చెందిన మహిళల అనుమానస్పద మృతి

గద్వాల నవంబర్ 3 ( విజన్ ఆంధ్ర )గద్వాల పట్టణం షేరెల్లి వీధిలో నిశ్శబ్ద భయం ఆదివారం జరిగిన ఆ దారుణమైన ఘటనతో గద్వాల పట్టణంలోని షేరెల్లి వీధిలో మహిళల మధ్య నిశ్శబ్ద భయం నెలకొంది. హృదయ విదారకమైన ఈ సంఘటన స్థానికులను దిగ్భ్రాంతికి గురి చేసింది ఆభరణాలు ధరించడానికి కూడా భయంగా ఉంది. ఒంటరిగా బయటకు అడుగు పెట్టాలంటే వణుకు పుడుతోంది అని పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక స్థానిక మహిళ ఆవేదన వ్యక్తం చేశారు బంగారం కోసం జరుగుతున్న ఈ హత్యలు దోపిడీలు ప్రాణాలు తీస్తున్న బంగారం ధరల పెంపు అనే వాస్తవాన్ని మరోసారి బలంగా నిరూపిస్తున్నాయి నిప్పులు చెరిగే బంగారం ధరలు నేడు నేరగాళ్ల దాహాన్ని పెంచాయి. ప్రాణాలు తీసే స్థాయికి నేరాలు చేరుకోవడం జోగులాంబ గద్వాల జిల్లాను వణికిస్తోంది. తాజాగా పట్టణంలోని షేరెల్లి వీధిలో జరిగిన ఒక మహిళ హత్య సంఘటన జిల్లా వ్యాప్తంగా తీవ్ర భయాందోళన వాతావరణాన్ని సృష్టించింది. ఇది కేవలం దొంగతనం కాదు వ్యవస్థీకృతమైన ప్రణాళికా బద్ధమైన వ్యూహం అని పోలీసులు అనుమానిస్తున్నారు. హంతకుల దాడుల వెనుక 'రెక్కీ వ్యూహం బంగారంపై అత్యాశతో ఆగంతకులు మహిళలను లక్ష్యంగా చేసుకుని క్రూరమైన దారుణాలకు పాల్పడుతున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైన విషయం అత్యంత కలవరపెట్టింది. నిందితులు నేరుగా దాడి చేయకుండా కొన్ని రోజుల ముందు ప్రాంతంలో రహస్యంగా రెక్కీ నిర్వహిస్తున్నారు. ఎక్కువ బంగారు ఆభరణాలు ధరించే ఒంటరిగా ఉండే లేదా భద్రతా లోపాలు ఉన్న ఇళ్లను వీరు తమ లక్ష్యంగా ఎంచుకుంటున్నారు. షేరెల్లి వీధి వంటి ప్రాంతాల్లో పబ్లిక్ కు కనబడకుండా మహిళల కదలికలను ఇళ్లలోని సమయాలను క్షుణ్ణంగా గమనించి దొంగతనాలు సులభతరం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు ఈ రెక్కీ వ్యవహారం స్థానిక మహిళల్లో తమను ఎవరో నిత్యం గమనిస్తున్నారేమో అనే మానసిక భయాన్ని పెంచుతోంది పోలీసుల హై అలర్ట్ వేట మొదలైంది! ఈ నేరాల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు హత్య కేసు ఛేదన కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. గద్వాల పట్టణం ముఖ్యంగా షేరెల్లి వీధి సహా అనుమానిత ప్రాంతాల్లో అధిక పహారా ఏర్పాటు చేశారు అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తక్షణమే 100కు కాల్ చేయాలని పోలీసులు గట్టిగా విజ్ఞప్తి చేస్తున్నారు. బంగారం కోసం జరిగే ఇలాంటి అమానుష హత్యలను అరికట్టి, మహిళలకు పూర్తి భద్రత కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పోలీసులు ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం, జిల్లా పోలీసులు ఈ వ్యవస్థీకృత నేరగాళ్ల నెట్వర్క్ ఛేదించడానికి తీవ్రంగా గాలిస్తున్నారు. ఆ ఆగంతకులు తమ రెక్కీ వ్యూహాన్ని ఉపయోగించి ఎవరిని లక్ష్యంగా చేసుకుంటారోనని జిల్లా ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది.



# జాతీయ రహదారి పై పత్తి రైతుల ఆందోళన..

గద్వాల నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండల పత్తి రైతన్నలు సోమవారం 44వ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు

ఉండవెల్లి మండలం శివారులోని జాతీయ రహదారి ప్రక్కన శ్రీ వరసిద్ధి వినాయక సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రంలో ఎకరాకు 12 క్వింటాలు బదులు 7 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేయడంతో జాతీయ రహదారిపై రైతుల ధర్నా చేశారు ఎకరాకు 12 క్వింటాల పత్తి కొనుగోలు చేయాలంటూ రైతుల డిమాండ్ చేశారు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని పత్తి రైతులు 44వ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు అకాల వర్షాల కారణంతో పత్తి కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు వాపోతున్నారు అకాల తుఫాను వర్షాల కారణంగా పంట దిగుబడే నామమాత్రంగా వచ్చిన నిబంధనల పేరుతో పత్తి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 44వ జాతీయ రహదారిపై రైతులు ధర్నా చేస్తుండడంతో



నాలుగు కిలోమీటర్ల వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది నిన్నటి వరకు 12 క్వింటాలుకు ఎకరం అనుమతులు ఇచ్చిన అధికారులు నేటి నుంచి ఆరుకింటాలకే అనుమతులు ఉన్నాయంటూ పత్తి కొనుగోలు నిరాకరించారు. దీంతో రైతులు 44వ జాతీయ రహదారిపై ధర్నా చేసి నిరసన తెలిపారు. అలంపూర్ సీఐ రవిబాబు ఎస్సై శేఖర్ తన సిబ్బందితో 44వ జాతీయ రహదారిపై రైతులు చేస్తున్న ధర్నాను రైతులతో మాట్లాడి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు.

## గ్రామ పంచాయితీ సిబ్బందికి రెండు జతల దుస్తులు అందచేత



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 3 : సిద్దిపేట. జిల్లా అక్కన్నపేట. మండలంలోని . పెద్ద తండా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి సోమవారం రోజున ప్రతి ఒక్కరికి రెండు జతల దుస్తులు గుగులోతు సుజాతమొగిలినాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలి చాలని జీతాలతో గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామానికి సేవలందిస్తున్నారని వారికి తోచిన సహాయం చేశామన్నారు. పెద్ద తండ గ్రామపంచాయతీ తరుపున సుజాతమొగిలినాయక్ గ్రామస్తులందరు దంపతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంబాబు నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతూ జములాల్,పంచాయతీ కార్యదర్శి రజిని, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి,భాస్కర్ నాయక్,యూత్ అధ్యక్షులు నరసింహా నాయక్,లింగా నాయక్,గ్రామపంచాయతీ సిబ్బంది రాజయ్య, కొమురయ్య,నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టొద్దు కలెక్టర్



గద్వాల నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) : సామాజిక బాధ్యతతో కూడిన ప్రజావాణి కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అందిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరపాలని గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఘనంగా 132 ఫిర్యాదులు అందాయి. వీటిలో అత్యధికంగా 60 దరఖాస్తులు ఇందిరమ్మ గృహాల మంజూరుకు సంబంధించినవి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రచారం చేస్తున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు



నేలకొండపల్లి నవంబర్ 3 విజన్ ఆంధ్ర ప్రతినిధి: అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న హైదరాబాద్లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా సోమవారం వెంగళరావు నగర్ (డివిజన్ పరిధిలో)127 బూత్‌లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అధ్వర్యంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తు పైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజినీ, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు, పాలేరు నియోజక వర్గ సేవాదళ్ కన్వీనర్. బచ్చలకూరి నాగరాజు. నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు,కుమ్మరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోయిలదిన్నె వాసికి డాక్టరేట్



గద్వాల నవంబర్ 3(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండలము కోవెల్దిన గ్రామానికి చెందిన కురువ మద్దిలేటి కురువ గోవిందమ్మ కుమారుడు వందేళ్ల చరిత్ర గల అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇన్స్టిట్యూట్ అయినటువంటి ఉస్మానియా యూనివర్సిటీ రసాయశాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.విజయలక్ష్మి చాకలి ఐలమ్మ ఉమెన్స్ యూనివర్సిటీ పర్యవేక్షణలో సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఐరన్ బేస్ట్ పెరోస్కైట్స్ అండ్ దేర్ అప్లికే షన్స్ అంశంపై కురువ రామ్మో హన్ తీసిస్ సమర్పించి పీహెచ్డీ వైవా వోస్ పూర్తి చేశారు. జాబ్ డాక్టర్ రామ్మోహన్ ప్రస్తుతం పాలమూరు యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం నివాసం వడ్డేపల్లి మండలము కోవెల్దిన గ్రామానికి చెందిన కురువ మద్దిలేటి, కురువ గోవిందమ్మ కుమారుడు విద్యా ప్రస్థానంఫస్ట్ క్లాస్ టు ఫిఫ్త్ క్లాస్ వరకు జడ్పీహె చ్ఎస్ స్కూల్ కోయిల్దిన్నె, సిక్స్ క్లాస్ నుండి ఎస్ఎస్సి వరకు రవీంద్ర హై స్కూల్ శాంతినగర్ లో పూర్తి చేశారు, ఇంటర్మీడియట్ స్కాలర్స్ జూనియర్ కాలేజీ వనపర్తి, బీఎస్సీ ఎంపీసీ డిగ్రీ వనపర్తి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఫర్ మెన్, పీజీ కెమిస్ట్రీ ఎస్ కే యులో పూర్తి చేశారు.

## శాఖహార, మాంసాహార సమీకృత భవనాలను వెంటనే నిర్మించాలి



హుస్నాబాద్ విజన్ఆంధ్ర నవంబర్ 3 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో సమీకృత శాఖహారం మరియు మాంసాహారం నూతన నిర్మాణ భవనం కోసం శంకుస్థాపన చేసి పెండింగ్ లో ఉన్న పనులను బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న సమీకృత మార్కెట్ భవనం పనులను పూర్తి చేయాలన్నారు. హుస్నాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధిలో భాగంగా దాదాపు రెండు కోట్ల డెబ్బది మూడు లక్షలు రూపాయలతో పాత తహసీల్దార్ కార్యాలయాన్ని కూల్చివేసి సమికృత శాఖ శాఖహారం మరియు మాంసహారం అమ్మకాల కోసం నూతన భవనం నిర్మాణం చేయుటకు అప్పటి మంత్రి తన్నీరు హరీష్ రావు అప్పటి శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ పనుల కోసం తేది ఆగష్టు 2022 లో శంకుస్థాపన చేసినారన్నారు. కాని 2023 డిసెంబర్ లో ప్రభుత్వం మారిన తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకీ వచ్చినదని దాదాపు రెండు సంవత్సరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన కానీ పట్టణంలోని గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు చేసిన పెండింగ్‌లో ఉన్న పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. సమికృత శాఖహారం మరియు మాంసహారం కోసం నూతనంగా నిర్మిస్తున్న భవనం పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకీ తీసుకరావాలని బిఆర్ఎస్ తరుపున ప్రభుత్వన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యతోనే కుటుంబానికి ఆర్థిక అభివృద్ధి

### పెన్ పహాడ్ ఏపిఎం అంజయ్య




పెన్ పహాడ్, నవంబర్ 3( విజన్ ఆంధ్ర) : అక్షరాస్య తోనే కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందుతాయని ఏపిఎం అంజయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం అమ్మకు అక్షరమాల అనే కార్యక్రమాన్ని ఏపీఎం అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ అంజయ్య మాట్లాడుతూ అమ్మకు అక్షరమాల" అనేది నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా మార్చడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఒక కార్యక్రమం అని. ఇది ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలలోని మహిళలపై దృష్టి పెడుతుంది, తద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి సహాయపడుతుంది. ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ 'ఉల్లాస్' కార్యక్రమంతో అనుసంధానించబడి ఉంది. మహిళలు సంతకాలు చేసుకోవడం, బస్సు బోర్డులు చదవడం వంటి ప్రాథమిక అక్షరాస్యతను పొందడం. అక్షరాస్యతతో కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని నమ్మకం.

సంపూర్ణ అక్షరాస్యత సాధించడం కోసం ఈ కార్యక్రమం రూపొందించబడింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ బంధం అధ్యక్షురాలు మంజుల, సీసీ పద్మ, సీఆర్పీలు ప్రమీల, సునీత, వి ఓ ఏలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం - సంతాజీ

విజన్ ఆంధ్ర నవంబర్ 03 భీమదేవరపల్లి : రైతు శ్రేయస్సు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ తెలిపారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో కొత్తకొండ, వంగర, మాణిక్యపూర్, భీమదేవరపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని సూచించారు. కార్యక్రమంలో ఏపిఎం వేణు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొక్కల ప్రవంతి, ఎంపీడీవో వీరేశం, డైరెక్టర్లు మొందయ్య, వెంకట స్వామి, ఏతాట కమలహాసన్, నాగరాజ్, సుమలత, సిసిఎస్ సదానందం, అశోక్, కర్ణాకర్, పద్మ, వివో ఎస్ కవిత, కమల, సోనీ, అధ్యక్షురాలు షబానా, కవిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలుగురి రాజు, చంద్రశేఖర్ గుప్త, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు అనిల్ యాదవ్,డబ్బా శంకర్, శ్రీకాంత్,రైతులు తదితరులు పాల్గొన్నారు.





## గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం

పెన్ పహాడ్, నవంబర్ 3 ( విజన్ ఆంధ్ర ) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన వరి విత్తనాలను QSEV అనే కార్యక్రమం ద్వారా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలోని మహ్మదా పురం గ్రామంలో BPT 5204 వరి రకంపై క్షేత్ర దినోత్సవం సందర్భంగా BPT 5204 రకం యొక్క గుణగణాలను రైతులకు తెలియజేశారు. QSEV సూర్యాపేట జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ వి. శ్రీధర్, సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధనా స్థానం, కంపాసాగర్ వరిలో రైతు స్థాయిలో నాణ్యమైన విత్తనం ఉత్పత్తి ఎలా చేసుకోవాలో వివరించారు. అదేవిధంగా వరిలో చీడపీడల యాజమాన్యాన్ని ఏ విధంగా చేసుకోవాలో రైతులకు వివరించారు.సరఫరా చేసిన వరి బహిరంగ మార్కెట్లో అమ్ముకోకుండా అదే గ్రామంలో రైతులకు విత్తనంగా వాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్,క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వికాస్,సముద్రాల శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో.... యువకుడి దారుణ హత్య



స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర):జనగామ జిల్లా చిల్పూర్ మండలం కొండాపూర్ లో ముత్యాల నరేష్ (30) అనే యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన సోమవారం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సురేష్ ను అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు భూమి విషయం మాట్లాడేందుకు రమ్మని పిలిపించి పథకం ప్రకారం హత్య చేసినట్లు చెబుతున్నారు. సురేష్ హత్య భూ వివాదం వల్లే జరిగిందని చెబుతున్నప్పటికీ పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తేలనున్నాయి. మృతుడికి భార్య మూడు నెలల బాబు ఉన్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అక్షరాస్యతోనే కుటుంబానికి ఆర్థిక అభివృద్ధి

### పెన్ పహాడ్ ఏపిఎం అంజయ్య



పెన్ పహాడ్, నవంబర్ 3( విజన్ ఆంధ్ర) : అక్షరాస్య తోనే కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందుతాయని ఏపిఎం అంజయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం అమ్మకు అక్షరమాల అనే కార్యక్రమాన్ని ఏపీఎం అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ అంజయ్య మాట్లాడుతూ అమ్మకు అక్షరమాల" అనేది నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా మార్చడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఒక కార్యక్రమం అని. ఇది ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలలోని మహిళలపై దృష్టి పెడుతుంది, తద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి సహాయపడుతుంది. ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ 'ఉల్లాస్' కార్యక్రమంతో అనుసంధానించబడి ఉంది. మహిళలు సంతకాలు చేసుకోవడం, బస్సు బోర్డులు చదవడం వంటి ప్రాథమిక అక్షరాస్యతను పొందడం. అక్షరాస్యతతో కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని నమ్మకం.

సంపూర్ణ అక్షరాస్యత సాధించడం కోసం ఈ కార్యక్రమం రూపొందించబడింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ బంధం అధ్యక్షురాలు మంజుల, సీసీ పద్మ, సీఆర్పీలు ప్రమీల, సునీత , వి ఓ ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసమే విజయానికి బాట -అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



విజన్ ఆంధ్ర నవంబర్ 03 భీమదేవరపల్లి : ఆత్మవిశ్వాసం ఉన్న విద్యార్థి ఏ అడ్డంకినైనా అధిగమించగలడు అని హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. వంగర గురుకుల పాఠశాలలో సోమవారం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని విద్యార్థులను ప్రేరేపించిన ఆయన, చదువును మార్కుల కోసం కాకుండా జ్ఞానం సాధనగా మలుచుకోవాలని సూచించారు. హాస్టల్ జీవితం క్రమశిక్షణ, బాధ్యత, నడవడికలను నేర్పుతుందని వివరించారు. తల్లిదండ్రులు పిల్లలకు ధైర్యం చెప్పి నిరుత్సాహం నుంచి దూరంగా ఉంచాలని కోరారు. సోషల్ మీడియా ప్రభావం దూరంగా ఉంచి తల్లిదండ్రులతో మమకారం పెంపొందించుకోవాలని సలహా ఇచ్చారు. "పరీక్షలు సమీపంలో ఉన్నాయి, క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చండి," అంటూ విద్యార్థులను ఉత్తేజపరిచారు. అనంతరం వంటశాలను పరిశీలించిన ఆయన, భోజన నాణ్యతపై సూచనలు చేస్తూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమం లో డిఎంహెచ్ఓ అప్పయ్య, ఎంఈఓ సునీత, ఎస్ఐ దివ్య, డాక్టర్ ప్రహసిత్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ రహ్మాన్, డాక్టర్ రూబీనా తదితరులు పాల్గొన్నారు.


# గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం

పెన్ పహాడ్, నవంబర్ 3 ( విజన్ ఆంధ్ర) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన వరి విత్తనాలను %ూూజు౦% అనే కార్యక్రమం ద్వారా నిర్వహించారు.సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలోని మహ్మదాపురం గ్రామంలో %దీూ% 5204 వరి రకంపై క్షేత్ర దినోత్సవం సందర్భంగా %దీూ% 5204 రకం యొక్క గుణగణాలను రైతులకు తెలియజేశారు. %ూూజు౦% సూర్యాపేట జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ వి. శ్రీధర్, సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధనా స్థానం, కంపాసాగర్ వరిలో రైతు స్థాయిలో నాణ్యమైన విత్తనం ఉత్పత్తి ఎలా చేసుకోవాలో వివరించారు. అదేవిధంగా వరిలో చీడపీడల యాజమాన్యాన్ని ఏ విధంగా చేసుకోవాలో రైతులకు వివరించారు.సరఫరా చేసిన వరి బహిరంగ మార్కెట్ లో అమ్ముకోకుండా




అదే గ్రామంలో రైతులకు విత్తనంగా వాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్,క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వికాస్,సముద్రాల శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.


# హత్యలుచేస్తేఅంతమయ్యేదికాదుఎర్రజెండఅగ్నికణమైదహించివేస్తుంది

నేలకొండపల్లి నవంబర్3 విజన్ ఆంధ్ర ప్రతినిధి : చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామంలో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు సామినేని రామారావుని అత్యంత కిరాతకంగా హత్య చేసిన దోషులను తక్షణమే అరెస్టు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామారావు హత్యకు కారుకులైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనం నుండి పార్టీ శ్రేణులు భారీ ప్రదర్శనగా బయలుదేరి పొట్టి శ్రీరాములు సెంటర్ కు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పాతర్లపాడు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలలో సిపిఐ(ఎం) ఎదుగుదలను ఓర్వలేకనే కాంగ్రెస్ గూండాలు ఆ పార్టీ పెద్దల కనుసన్నల్లో పథకం ప్రకారం రామారావును అత్యంత దారుణంగా కత్తులతో పొడిచి చంపారన్నారు. రామారావు లాంటి నాయకులను హత్య చేయడం ద్వారా సిపిఎం ఎదుగుదలను నిరోధించాలని కుట్రలు పన్నిన దుర్మార్గులంతా కాలగర్భంలో కలిసిపోయిన విషయాలను కాంగ్రెస్ గూండాలు




గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రభుత్వ పెద్దలు తమకు అండదండగా ఉన్నారనే అహంకారంతో తాము ఎంతకు తెగించిన కాంగ్రెస్ గుండాలు. ఎర్రజెండాను అంతం చేయాలని చూస్తే ఉవ్వెత్తున ఎగసిపడే అగ్ని కణమై కాంగ్రెస్ గుండాలను దహించి వేస్తుందని హెచ్చరించారు. హత్య జరిగి వారం రోజులు కావస్తున్న హంతకులు ఎవరో తెలిసి కూడా కాంగ్రెస్ పెద్దల ఒత్తిడికి తలొగ్గి అరెస్టు చేయకపోవడం పోలీసుల చేతగానితనానికి అద్దం పడుతుందన్నారు. రాజకీయ కక్షతో మధిర నియోజకవర్గంలో ఏడాది కాలంలో కాంగ్రెస్ గుండాలు రెండు రాజకీయ హత్యలకు పాల్పడిన ప్రభుత్వం, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఇప్పటికైనా పోలీసులు సామినేని రామారావు హత్యపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి

### రామారావుహత్యపైసమగ్రవిచారణజరిపించాలి

### సిపిఐఎంజిల్లానాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు

హత్యకు కారకులైన సూత్రధారులు, పాత్రధారులు వారి వెనుక ఉన్న పెద్దలు ఎవరో బయటపెట్టాలని, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ హత్యా రాజకీయాలను అభ్యుదయ, ప్రజాస్వామికవాదులు, మేధావులు, ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పార్టీ నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, భూక్యకృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, రాసాల కనకయ్య, మందడపు మురళీకృష్ణ, రాసాల నవీన్, శీలం అప్పారావు, బొడ్డు మధు, పెద్దిరాజు నరసయ్య, బలుసు ప్రమీల, పొన్నం శివరాజు, ఎలమద్ది లెనిన్, గురజాల వెంకటేశ్వర్లు, సున్న మధుసూదన్ రావు, కొండలరావు, వాసంశెట్టి నరసయ్య, చావారామయ్య, కొత్తూరు చారి, కోదూరి వెంకటాచారి, మంకెనపల్లి నరసింహారావు, మహిమూద్, బొడ్డు బాబు, సుగుణ, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు





గద్వాల నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఏరియా హాస్పిటల్ లో స్నేహితుడి జ్ఞాపకార్థం తోటి స్నేహితులు ఆద్వర్యంలో సోమవారం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గద్వాలకు చెందిన ఐడీబీఐ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆర్ స్వరూప్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మిత్ర బృందం గద్వాల జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో బాలింతలకు రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణి చేశారు అనంతరం ఆసుపత్రి ఆవరణలో రోగుల కుటుంబ సభ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..

ఈ కార్యక్రమంలో సంస్కార్ స్కూల్ ఎర్రవల్లి సరస్వతి స్కూల్ కరస్పాండెడ్ వి. గోవర్ధన్ రెడ్డి కేటిదొడ్డి మండలం కాంగ్రెస్ నాయకులు తిమ్మారెడ్డి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ వెంకట కృష్ణారెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్ కుమార్ రెడ్డి, రాజేశ్వరి ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ రామిరెడ్డి, సయ్యద్ అహ్మద్ ఆన్సర్ అహ్మద్ పారిజాత కిరాణం రవికుమార్ చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

## ప్రజా సేవతో జాతీయ గుర్తింపు పొందిన సురేందర్

విజన్ ఆంధ్ర నవంబర్ 03 భీమదేవరపల్లి : మండలం లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, మండల సురేందర్ కు భారతీయ దళిత సాహిత్య అకాడమీ ప్రకటించిన "మహాత్మా జ్యోతి భా పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు - 2025" లభించింది. ఈ అవార్డు డిసెంబర్ 12న న్యూ ఢిల్లీలో జరగనున్న అకాడమీ జాతీయ సదస్సులో అందజేయనున్నారు. ప్రజా సేవ, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తూనే ఉంటానని సురేందర్ తెలిపారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

యాదాద్రి నవంబరు 03 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ మత్స్యగిరిగుట్టపై కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారి కల్యాణాన్ని యాగ్నికులు సముద్రాల వెంకటరమణాచార్యులు వేద పండితులు అర్చకులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ ప్రాంగణం భక్తులు చేసినా గోవింద నామస్మరణంతో మారుమోగింది ముందుగా స్వామివారికి కళ్యాణ పట్టువస్త్రాలు తలంబ్రాలు ముత్యాలను దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి దంపతులు స్వామివారికి అందజేశారు ఈ సందర్భంగా ద్రోణ ఇనిస్ట్యూట్ ఆఫ్ అకాడమీ హైదరాబాద్ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి భక్తజనులకు చిన్న కొండూరు వాస్తవ్యులు నర్సిరెడ్డి జైపాల్ రెడ్డి -రామాదేవి దంపతులచే భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు స్వామివారి కల్యాణానికి హాజరైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి దేవస్థానం వారు శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం ఎంపీ ఫండ్ ద్వారా మంజూరైన10 లక్షల నిధులతో ఘాట్ రోడ్డుకు ఇరువైపులా నిర్మించిన రేలింగ్ ను ఆవిష్కరించారు ఈ కళ్యాణ మహోత్సవంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి ఎమ్మార్వో జి.దశరథ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆర్ఐ లు కరుణాకర్.రెడ్డి.నాగేష్.ధర్మకర్తలు కొడితాల కరుణాకర్, అరూర్ వెంకటేష్,రేఖల ప్రభాకర్ బండి రవికుమార్, గుండు జగన్ మోహన్ రెడ్డి,అంబాల ఊషయ్య,ఈతాప రాములు,జక్కల కేతమ్మ,మైసోళ్ళ వెంకటేశం,కొమిరె బాలేశ్వర్, కందుల శ్రీను,కంకల కిష్టయ్య బత్తిని సహదేవ్ కాసుల వెంకన్న బోళ్ల శ్రీనివాస్ జక్కజంగారెడ్డి చిలుకూరు సత్తిరెడ్డి పులిపలుపుల రాములు గౌడ్ ప్రతినిధులు,గ్రామ పెద్దలు, అర్చకులు మరియు సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బీజాపూర్ రహదారి విస్తరణ పనుల ఆలస్యమే ప్రమాదాలకు కారణం

**- మరణించిన వారికి 50 లక్షల ఎక్స్గ్రేషియా, గాయపడిన వారికి రెండు లక్షలు ఇవ్వాలి : పాలమాకుల జంగయ్య**

చేవెళ్ల,నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై తెల్లవారుజామున మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు వెంటనే 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని గాయపడిన క్షతగాత్రులకు రెండు లక్షల పరిహారం ప్రకటించి మెరుగైన వైద్యం అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం చేవెళ్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... మృతుల కుటుంబంలోని ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్%-%బీజాపూర్ రహదారి పనులు ఎన్నాళ్లుగానో ఆలస్యం కావడంతో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని, బాధ్యతగల అధికారులు, ప్రజాప్రతినిధులు దీనిపై మౌనం పాటించడం విచారకరమని జంగయ్య విమర్శించారు. ప్రజలు రోడ్ టాక్స్ చెల్లించి ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వస్తే, ప్రభుత్వం మాత్రం నిస్పృహతో వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి నిర్మాణ పనులను వెంటనే వేగవంతం చేయాలని, ఇప్పటికైనా ప్రభుత్వం పరిస్థితిని గ్రహించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏ. రామస్వామి, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రబులింగం, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి. మక్బూల్ మృతులకు సంతాపం తెలియజేశారు.




# చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం: చటారి దశరథ్

**- బాధిత కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్గ్రేషియా అందించాలని డిమాండ్**

చేవెళ్ల,నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మండలం మిర్జగూడ స్టేజి సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ఆర్టీసీ బస్సు - టిప్పర్ లారీ ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదం హృదయ విదారకం. ఈ ఘటనలో 20 మంది ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందడంతో పాటు పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ భయానక ఘటనపై బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విజన్ ఆంధ్రకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... ఈ మృత్యుఘోషకు కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అని మండిపడ్డారు. రహదారి పనులు నెమ్మదిగా సాగడం, సదుపాయాలు లేకపోవడం వల్లే తిరుగులేని ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గతంలో ఆలూరు ప్రమాదం జరిగినప్పటికీ, ప్రభుత్వం పాఠాలు నేర్చుకోలేదని విమర్శించారు. ఈ బాధాకర పరిస్థితుల్లో ఒక్కొక్క కుటుంబానికి కనీసం కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, అలాగే గాయపడిన వారందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 30 లక్షల రూపాయలు తక్షణమే అందించాలి అని డిమాండ్ చేశారు. అదనంగా, ప్రమాదాల్లో ఎక్కువగా పేద కుటుంబాలు బలవుతున్నాయని గుర్తుచేసిన ఆయన వారి పునరావాస బాధ్యతను ప్రభుత్వం భుజస్కంధాలపై వేసుకోవాలన్నారు. బస్సు సిబ్బందికి భద్రతా సదుపాయాలు కల్పించాలి, రహదారి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని సూచించారు. ఇకనైనా ప్రభుత్వం మేల్కొని, రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు తీసుకోవాలంటూ చటారి దశరథ్ హెచ్చరించారు.



# అవగాహన లేక క్యాన్సర్ భారిన ప్రజలు

## లైవ్ రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్

వేములవాడ ఆర్ సి నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం భూక్యారెడ్డి తండాకు చెందిన లంబాడిలా ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జి బానోత్ నరేష్ నాయక్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ కు రొమ్ము ప్రాణంతక క్యాన్సర్ వ్యాధి పై అవగాహన లేక ఈ వ్యాధి భారినపడి మహిళలు, ప్రాణాలు కోల్పోతున్నారని లైవ్ రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ భారిన ఎక్కువగా గిరిజనులు తండాలలో నివసిస్తున్న ప్రజలతో పాటు దళితులు, పేద ప్రజలు పడుతున్నారని అయన అన్నారు.

ప్రభుత్వం, ఆరోగ్య, గిరిజన శాఖ అధికారులు తాండలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి ఇవ్వగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారని అయన అన్నారు. కలెక్టర్ అగర్వాల్ కు నరేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న అన్ని తాండలతోపాటు, జిల్లాలోని 13మండలాలలో అన్ని రకాల క్యాన్సర్ వ్యాధిపై ఆరోగ్య, వైద్య శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి, దాని బారిన పడిన పేదలకు ప్రభుత్వం ఆర్థిక, వైద్య ఖర్చులకు సహాయం చేయాలని ఆయన కోరారు.వినతి అందజేతలో గంగాధర్, సురేష్, మహేందర్, నరహరి, ప్రకాష్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# ఆల భూముల సర్వే

స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్, చిల్పూర్ మండలాల్లోని దేవాలయ భూములను దేవాదాయ, రెవెన్యూ శాఖ అధికారులు సోమవారం సర్వే చేశారు. స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు ఆర్డీఓ చిల్పూర్, స్టేషన్ ఘన్ పూర్ తాసిల్దార్లకు భూములు సర్వే చేయాలని ఆదేశించగా తాటికొండ శ్రీ సీతారామచంద్రస్వామి, చిన్న పెండ్యాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ భూములను సర్వే చేయించారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయ కార్యనిర్వాహణాధికారిని బి.లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో రెండు మండలాల రెవెన్యూ అధికారులు, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



### ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో

# ప్రైవేట్ కాలేజీల నిరవధిక బంద్ ప్రారంభం

### విద్యా రంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరిన నిర్వాహకులు

### కుత్బుల్లాపూర్ పరిధిలో పలు కాలేజీలు బంద్‌లో భాగస్వామ్యం




కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు తిరిగి చెల్లింపుల బకాయిలను విడుదల చేయకపోవడంతో, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కాలేజీలు సోమవారం నుండి నిరవధిక బంద్ ప్రారంభించాయి. ఈ నిర్ణయాన్ని తెలంగాణ ప్రైవేట్ కాలేజీల సంఘం ప్రకటించింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో భాగ్యరధి డిగ్రీ కళాశాల (చింతల్), రాయల్ డిగ్రీ కళాశాల, క్యాపిటల్ డిగ్రీ కళాశాల వంటి పలు విద్యాసంస్థలు బంద్‌లో పాల్గొన్నాయి. ఈ బంద్ కారణంగా అన్ని తరగతులు తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి. ఈ సందర్భంగా కళాశాల నిర్వాహకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు దాదాపు పది వేల కోట్ల రూపాయల ఫీజు తిరిగి చెల్లింపుల బకాయిలను చెల్లించకపోవడంతో విద్యాసంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి అన్నారు. కనీసం ఐదు వేల కోట్ల రూపాయలను తక్షణం విడుదల చేయాలని, మిగిలిన మొత్తాన్ని వచ్చే మార్చి 31, 2026 లోపు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. "రీయింబర్స్‌మెంట్ అడిగితే విజిలెన్స్ తనిఖీలతో బెదిరించడం సరైన విధానం కాదు అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి అని పేర్కొన్నారు. వేలాది ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది," అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఎనల్ల జై శంకర్ గౌడ్, సంచాలకుడు, భాగ్యరధి డిగ్రీ కళాశాలబీ రమేష్ బాబు, సంచాలకుడు, రాయల్ డిగ్రీ కళాశాలబీ కె. నవీన్ రాజ్, ప్రిన్సిపాల్, భాగ్యరధి డిగ్రీ కళాశాలబీ లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది ఉన్నారు. ప్రభుత్వం తక్షణమే ఫీజు తిరిగి చెల్లింపుల బకాయిలను విడుదల చేసి, రాష్ట్ర విద్యా రంగ భవిష్యత్తును కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు.

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే...



ముత్తారం, సెప్టెంబర్ 03(విజన్ ఆంధ్ర) : ముత్తారం మండలం సీతంపల్లి గ్రామానికి చెందిన కూరాకుల పెద్ద ఓదెలు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. సోమవారం బాధిత కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మృతికి కారణాలు తెలుసుకొని ఓదార్చారు. బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, కూరాకుల ఓదెలు తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో అధిక వర్షాలతో దెబ్బతిన్న ప్రభుత్వ నిర్మాణాల శాశ్వత నిర్మాణాలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో 3 నవంబర్ : జిల్లాలో అధిక వర్షాలతో దెబ్బతిన్న ప్రభుత్వ నిర్మాణాల శాశ్వత నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో కురిసిన అధిక వర్షానికి దెబ్బతిన్న పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి లో లెవెల్ వంతెనలు, కల్వర్టులు, రోడ్ల శాశ్వత నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అధిక వర్షాలతో దెబ్బతిన్న ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపాలిటీలో వివిధ నిర్మాణాల మరమ్మత్తుల కొరకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ధాన్యం కోసిన వెంటనే నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నిర్ణీత తేమశాతం వచ్చేవరకు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుతున్నారని కానీ అకాల వర్షాలు



సంభవించినప్పుడు ఆ ధాన్యం తడిసిపోవడం జరుగుతుంది. కాబట్టి రైతులు ధాన్యం కోసం వెంటనే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రాకుండా నిర్ణీత తేమశాతం వచ్చేవరకు ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా వ్యవసాయ మరియు ఇతర అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బోథ్ నూతన సీఐగా డి.గురుస్వామి బాధ్యతల స్వీకరణ.

**గంజాయి గుడుంబా లాంటి అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా రూపుమాపాలనీ సూచించిన జిల్లా ఎస్పీ.**

**సిబ్బంది పనితీరు, పోలీస్ స్టేషన్ల నిర్వాహన సక్రమంగా జరగాలని సూచన.**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 03 ,( విజన్ ఆంధ్ర ) సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కి మర్యాదపూర్వకంగా పూల మొక్క అందజేసి బోథ్ సీఐ గా డి గురుస్వామి బాధ్యతలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచిస్తూ బోథ్ సర్కిల్ పరిధిలో రెండు పోలీస్ స్టేషన్లో గంజాయి గుడుంబా లాంటి అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా రూపుమాపే దిశగా పోలీసు విధులను నిర్వర్తించాలని, రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో సిబ్బంది పనితీరు, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా పాటిస్తూ ఉండే విధంగా పర్యవేక్షించాలని సూచించారు. గతంలో ఉమ్మడి కరీంనగర్ వరంగల్ జిల్లాలలో పనిచేసిన డి గురుస్వామి, నూతనంగా బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జిల్లాకు రావడం జరిగింది. ఇంతకు మునుపు స్పెషల్ బ్రాంచ్ వరంగల్ నందు విధులు నిర్వర్తించి బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా బదిలీ కావడం జరిగింది.

# రెండేళ్లలో మన్నెవారిపల్లి -ఎస్ ఎల్ బి సి టన్నల్ పనులను పూర్తి చేస్తాం

ఏరియల్ సర్వే పూర్తయిన ఇంటర్నే పనులు చేపడతామన్నారు అదేవిధంగా 4 600 కోట్లు మంజూరు అయ్యాయని ఈ నిధులతో పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నికర జలాల కోసం ఆంధ్ర ప్రభుత్వంతో సంతకం చేసి కేవలం 299 టీఎంసీల నీరు సరిపోతుందని చెప్పడం జరిగిందన్నారు దీంతో పాలమూరు నల్గొండ జిల్లాలకు అన్యాయం జరిగిందన్నారు ఆ ప్రభుత్వం లో పది సంవత్సరాల కాలంలో కిలోమీటర్ కూడా ఎస్ఎల్బీసీ పనులు చేపట్టలేదన్నారు రాబోయే రెండు సంవత్సరాల కాలంలో ఎస్ఎల్బీసీ పనులు పూర్తిచేసి 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే కాకుండా 30 లక్షల మంది ప్రజానీకానికి తాగునీరు కూడా అందించడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు ఆగిన పనులను మళ్లీ పునర్ ప్రారంభించేందుకు భూమిలో వేయి మీటర్ల లోతు వరకు జియో లాజికల్ డేటా సేకరణకు హైటెక్ సర్వే పద్ధతిలో భూమి లోపల ఉండే శిరోజనులు నీటి ప్రవాలను గుర్తించ గుర్తించడం జరుగుతుందని సీఎం తెలిపారు ఉమ్మడి రాష్ట్రంలో 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టర్నల్ టు పనులను ప్రారంభించడం జరిగింది అన్నారు 1968 కోట్లతో టెండర్లు పిలవడం జరిగింది అన్నారు టర్నల్ బోర్ మిషన్తో దేశంలోనే తొలిసారి ఎస్ఎల్బీ టన్నల్ ఉపయోగించారు 2014 వరకు ఒక మీటర్ పూర్తయ్యాయి అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్లలో పది మీటర్లు కూడా కేసీఆర్ పూర్తి చేయలేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు



రాజకీయ దురుద్దేశంతో హరీష్ కేసీఆర్ ఈ ప్రాజెక్టును పక్కన పెట్టారన్నారు గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలనుకుంటే అడ్డంకులు సూచిస్తున్నారు ప్రపంచంలో నాలుగు కిలోమీటర్ల ఎక్కడా లేదు ఇది పూర్తయితే తెలంగాణకు రికార్డు తక్కుతుందన్నారు ఆనాడు 2000 కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేది ఇప్పుడు పెరిగిన అంచనాలతో 4600 కోట్లతో ఈ టన్నుల పనులు పూర్తి చేయవచ్చునని ముఖ్యమంత్రి పేర్కొన్నారు ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం కాదు కృష్ణ నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా ఆ ప్రభుత్వం చేపట్టలేదు అన్నారు కేసీఆర్ 10 ఏళ్లలో 1, ఒక లక్ష86 వేల కోట్లు కాంట్రాక్టర్లు ఇచ్చారన్నారు అందులో 1,5,000 కోట్లు కాళేశ్వరం కోసం ఖర్చు చేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు కృష్ణల్లో మన వాటర్ మనకు తీసుకరాకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించకపోతుందన్నారు 299 టీఎంసీలు చాలు అని ఆనాడు హరీష్ రావు సంతకం చేశారు అన్నారు మన మాట మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్ లో దీనిపై మేము వాదనలు చేస్తూ ఓ కొలిక్కి తీసుకురావడం జరిగింది అన్నారు ఇది తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల తీసుకువెళ్లి ప్రాజెక్టు ఎక్కడ లేదు మేము అధికారంలోకి వచ్చాక పనులు మొదలుపెట్టాం 8 మంది కార్మికులు చనిపోయారు ఆ కుటుంబాలను ఆదుకొని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు ఉత్తంకుమార్ రెడ్డి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు హరీష్ రావు చిల్లర మాటలు మానుకోవాలి సప్పుడు చేసే అప్పులు చేసి దోపిడీ చేశారని ప్రజలను మఖ్య పెట్టారని ముఖ్యమంత్రి ఎదవ చేశారు ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే ఇక్కడ ప్రజలు మమ్మల్ని క్షమించరని ఎట్టి పరిస్థితుల్లో ఎస్ఎల్బి పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు అదేవిధంగా ఇటీవల తుఫాను వర్షాలకు దెబ్బతిన తండాలను పూర్తిస్థాయిలో ప్రజానీకానికి అన్ని విధాలుగా నష్టపరిహారం అందించి ఆదుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఇరిగేషన్ ఇతర జిల్లా స్థాయి అధికారులు పోలీసు యంత్రాంగం ఎస్ ఎల్ బి సి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.
- చేగూర్ సహకార సంఘం చైర్మన్ గొర్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం.



నందిగామ:నవంబర్ 03(విజన్ ఆంధ్ర న్యూస్): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,దళారులను నమ్మి వరి రైతులు మోసపోవద్దని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో చేగూర్ సహకార సంఘం చైర్మన్ గొర్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో ప్రారంభించిన వరి కొనుగోలు కేంద్ర%శీ% ప్రారంబొత్సవానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరి నాణ్యత అటు ఇటుగా ఉన్నా ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేసేలా ప్రభుత్వంతో మాట్లాడుతామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి సహకారంతో గుడి నిర్మిద్దాం



స్టేషన్ ఘన్ పూర్, నవంబరు 1 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం తాటికొండ శ్రీ సీతరామ చంద్ర స్వామి దేవస్థానం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న ఈశ్వర స్వామి ఆలయంను సమిష్టి సహకారంతో నిర్మించు కుందామని, వ్యక్తిగతంగా సొంత నిర్ణయాలు తీసుకోవద్దని సీతారామచంద్రస్వామి దేవస్థాన చైర్మన్ పండుగ భద్రయ్య అన్నారు. శ్రీ సీత రామచంద్ర స్వామి దేవాలయంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గుట్ట దగ్గర ఉన్న పురాతన ఈశ్వర స్వామి ఆలయమును కొందరు వ్యక్తులు గ్రామ ప్రజలకు సంబంధం లేకుండా, సొంత నిర్ణయంతో శిధిల అవస్థలో ఉన్న శివాలయంని పెకిలించి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు అన్నారు. రామాలయానికి ఉన్నటువంటి చైర్మన్, ధర్మకర్తలు, గ్రామ ప్రజలకు తెలుపకుండానే, గ్రామ అర్చకుడు స్థానాచార్యులకికూడా తెలుపలేదని, వేరేగ్రామం నుంచి పూజారులని తీసుకొ ని వచ్చి గ్రామ కట్టుబాట్లని పక్కనపెట్టి పూజలు నిర్వ హించినారని ఆవేదన వ్యక్తం. గ్రామంలో అన్ని కుల పెద్ద మనుషులు, చైర్మన్, ధర్మకర్తల సమక్షంలో ఇప్పుడున్నటువంటి చైర్మన్ అర్చకులు స్థానాచార్యుల ఆధ్వర్యంలో జరగాలని నిర్ణయం తీసుకున్నారు. గ్రామ వాస్తవ్యుడు, అర్చకుడు సౌమిత్రి లక్ష్మణాచార్యులు మాట్లాడుతూ గ్రామస్తులు అందరి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణం చేపట్టడంకోసం ఈనెల 6వతేదీన అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసి అందరి సమక్షంలో నిర్మాణం చేపట్టడం సబబుగా ఉంటుంది అన్నారు. ఈ కార్య క్రమంలో ప్రధాన అర్చకుడు వరుణాచార్యులు, మార్క శ్రీనివాస్, ఎడమ కట్టమలు, ఐలోని సుధాకర్, మేకల మల్లేశం, కోరుకోప్పుల మహేందర్, తాటికొండ సంపత్ కుమార్, పోకల నారాయణ, పొన్నం శ్రీనివాస్, పొన్నం రఘు, పర్శ రాజు, నల్ల స్వామి, నీల కుమార్, బలిజ రాజు, రత్నాకర్ రెడ్డి, ఐలోని కిరణ్, బర్మ మల్లేశం, మారపాక శ్రీనివాస్, మారపాక రాజయ్య, మారపాక మధుబాబు, కుసుమ రమేష్, వక్కల రాజు, రాజేశ్వర్, చిరంజీవి, ఐలోని రవి, బిక్షపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో నటి అనసూయ సందడి..

## మణిముఖుర జువెలర్స్ ను ప్రారంభించి అభిమానులతో సెల్ఫీలు దిగిన నటి అనసూయ



సూర్యాపేట నవంబర్ 03:(విజన్ ఆంధ్ర) : సూర్యాపేటలో మణిముఖుర జ్యువెలర్స్ ను జబర్దస్త్ షో, పుష్ప మూవీ ఫేమ్అనసూయ సోమవారం ప్రారంభించారు. ఆమెను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దుకాణంలోని నగలను పరిశీలించిన అనంతరం అనసూయ మీడియాతో మాట్లాడారు. నాణ్యమైన ఆభరణాలు వినియోగదారులకు అందించి వారి మనసులను గెలుచుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. నమ్మకంతోనే వ్యాపారాలు ముందుకు సాగుతాయని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర రాజధానిని తలదన్నేలా కార్పొరేట్ స్థాయిలో జ్యువెలర్స్ షాప్ను ఏర్పాటు చేసిన తెడ్ల కిషోర్, ఉమ మహేశ్వరి, వారి కుమారుడు సాయి కిరణ్, చాందిని లను ఆమె అభినందించారు. గత 13 సంవత్సరాలుగా సాయి సంతోషి జ్యువెలర్స్ ద్వారా వినియోగదారుల మనసులు గెలుచుకున్న వారు, నూతనంగా ప్రారంభించిన మణిముఖుర జ్యువెలర్స్ తో తమ వ్యాపార పరంపరను కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కక్కిరేణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జిల్లాల్లో చేప విత్తనాల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 03, (విజన్ ఆంధ్ర) సోమవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు, మత్స్యశాఖ అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... జిల్లాలో చేప విత్తనాల పంపిణీని నవంబర్ నెలాఖరుకల్లా పూర్తి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని, స్థానిక ప్రజాప్రతినిధులు, సీడ్ స్టాకింగ్ కమిటీతో కలిసి విత్తనాల పరిమాణం, నాణ్యతను పరిశీలించి పంపిణీ చేయాలని సూచించారు. జిల్లాలో చేప మార్కెట్లు, స్టాళ్ల ఏర్పాటుకు భూమి గుర్తింపు పనులు వేగవంతం చేయాలని, చేపల ఉత్పత్తి పెంపు కోసం ఉత్పత్తి కేంద్రాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. చేపల పోషక విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కూడా అధికారులు ప్రణాళికలు తయారు చేస్తూన్నట్లు తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా మత్స్యశాఖ అధికారి భాస్కర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే మరియు అధికారుల అసమర్థత వల్లే వరద కష్టాలు

**నేషనల్ హైవే మరియు అధికారుల అసమర్థత వల్లే వరద కష్టాలు**

**నష్ట పోయిన రైతులను వ్యాపారులను, చనిపోయిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలి**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ డిమాండ్**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 3 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల్లో రైతుల ధాన్యంతోపాటు ఇసుక మెటల్ పెట్టి నీట మునిగి దెబ్బతిన్న పంటల నష్టంపై ప్రభుత్వం వెంటనే స్పందించి,వ్యవసాయ శాఖ రెవెన్యూ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలపై గ్రామాల్లో సమగ్రంగా సర్వే నిర్వహించాలని సిద్దిపేట జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి హుస్నాబాద్ గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా సోమవారం రోజున హుస్నాబాద్ మండలం మహ్మదపుర్ గ్రామంలోని బాధిత రైతులు సిపిఐ నాయకులతో కలిసి పంటలను పరిశీలించారు. బాధిత రైతులను ఓదార్చారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలను,బిటి రోడ్డు,మట్టి రహదారులు పూర్తిగా ధ్వంసం అయిపోయాయని అంతే కాకుండా కిరాణా వర్తక వాణిజ్య వ్యాపారులను విలువైన వస్తువులు వరద నీటిలో మునిగి దెబ్బతిన్నాయని ఇందుకు పాలకులు నేషనల్ హైవే,ఆర్అండ్ బి,నీటి పారుదల శాఖ అధికారులే ప్రధాన కారణమని ధ్వజమెత్తారు. నేషనల్ హైవే రోడ్ నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా డ్రైనేజీ నిర్మాణం పనులు లేవల్ నిబంధనలు పాటించకుండా నిర్మాణం పనులు చేయడం వల్ల వర్షాలు పడ్డ ప్రతి సారి పట్టణంలోని వందలాది ఇండ్లల్లోకి వరద నీరు చేరి ప్రజలు అనేక సార్లు తీవ్రంగా నష్ట పోతున్నారన్నారు. రాష్ట్ర,జిల్లా,ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపం జరగడం వల్ల అనేక సార్లు నష్ట పోతున్నారని పాలకులు అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేవలం ప్రకటనలకు,హామీలకు పరిమితం కాకుండా నష్ట పోయిన ప్రతి రైతుకు ధాన్యం అర బెట్టుకోవడానికి వర్షా బావం నుంచి ధాన్యం తడవకుండా కాపాడు కోవడానికి రైతులకు ఉచితంగా తాటి పత్రిలను ఇవ్వాలని ప్రభుత్వం వెంటనే పంట నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. వరదల వల్ల నష్ట పోయిన రైతులు,ప్రజలు అదైర్య పడకుండా సిపిఐ పోరడు తుందని రైతులకు మనోధైర్యం కల్పించారు. నష్ట పరిహారం తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయుకులు పోదిల కుమారస్వామి,గూడ పద్మ, కాల్వల ఎల్లయ్య, పిట్టల మొగిలయ్య,పిట్టల సుధాకర్,అయిలేని మల్లారెడ్డి,పిట్టల ప్రసాద్,
దుద్దేడ రాజయ్య,జిల్లెల్ల సుధాకర్ రెడ్డి,
పిట్టల బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనలలో మాజీ సభాపతి



బాన్సువాడ నవంబర్ 3 (విజన్ ఆంధ్ర). ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన లో సోమవారం మాజీ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి. బాన్సువాడ గ్రామీణ మండలం చిన్న రాంపూర్ గ్రామంలో రూ.28 లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి విగ్రహ స్థిర ప్రతిష్టాపన కార్యక్రమం లో భాగంగా జరిగిన పూజ, యజ్ఞంలో తెలంగాణ రాష్ట్ర మాజీ శాసన సభాపతి, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు. పోచారం కుటుంబ సభ్యులు పోచారం శంభురెడ్డి, ప్రేమల దంపతులు యజ్ఞం లో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, బాన్సువాడ గ్రామీణ, పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెండింగ్ -ఫీజు రీయింబర్స్ మెంట్స్ -స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలి

వేములవాడ టౌన్ నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజురీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ గత ఆరేళ్ల నుండి ప్రభుత్వం చెల్లించడం లేదు. 2023-2024 - విద్యాసంవత్సరం 2100కోట్లు,2024 -2025 విద్యాసంవత్సరం -2100 కోట్లు ,2025-2026 -విద్యాసంవత్సరం 2200 కోట్లు మొత్తం 6,300 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన దగ్గర నుండి విద్యార్థులకు ఇవ్వాలసిన ఫీజులు, అలాగే గత ప్రభుత్వం హయంలో 4100 కోట్లు బకాయిలు ఉన్నాయి. మొత్తం 10,500 కోట్లు బకాయిలు ఉన్నాయి. వీటిలో దసరా కంటే ముందు ప్రభుత్వం యాజమాన్యాలు సమ్మె సందర్భంగా చర్చలు జరిపి దసరాకు -300 కోట్లు, దీపావళి -900 కోట్లు నవంబర్ నెలలో -300 మొత్తం 1200 కోట్లు చెల్లిస్తామని



హామీ ఇచ్చారు. వాటిలో 300కోట్లు చెల్లించారు. మిగతా బకాయిలు చెల్లించలేదు. ఫలితంగా విద్యార్థులే ఫీజులు చెల్లించుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలలో, హాస్టల్స్ ఫీజులను కూడా వారే చెల్లిస్తున్నారు. ఇంకోప్రక్క ప్రైవేటు యాజమాన్యాలు కూడా వారి ఇబ్బందులు రీత్యా సమ్మెలోకి వెళ్ళాలి. కావున మీరు ప్రభుత్వంతో చర్చించి ఫీజులను విడుదల చేయించేలాగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని తెలిపారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గారు పెండింగ్ బకాయిల విడుదల కోసం కృషి చేస్తామని తెలిపారు

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ, నాయకులు భరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాలు పాటించనీ రెడిమిక్స్ యూనిట్

### - ప్రయాణికులకు ఆటంకం కలిగిస్తున్న ర్యాంక్ కాంక్రీట్ రేడిమిక్స్ యూనిట్



షాబాద్,నవంబర్ 03(విజన్ ఆంధ్ర) : షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డి గూడ గ్రామ సరిహద్దులోని ర్యాంక్ కాంక్రీట్ రేడిమిక్స్ యూనిట్ ప్రయాణికులకు తీవ్ర ఆటంకన్ని కలిగిస్తుంది. ఇది రోడ్ ప్రక్కనే ఉండడంతో కొద్ది పాటి వర్షం పడిన,నీరు పారిన బురదమయమై నేలంతా చిత్తడిగా మారుతుంది.అనురాధ నేరుగా రోడ్ పైకి రావడంతో రోడ్ పైన వెళ్ళే వాహనదారులు జారి పడడం,కళ్ళలోకి దుమ్ము ధూళి వచ్చి, ప్రయాణికులు తరచూ ప్రమాదానికి గురవుతున్నారు. ప్రతినిత్యం రోడ్డుపై ప్రతిగా ఉండే వాహనాలదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోట్లల్లో పెట్టుబడి పెట్టి సొంత నివారణ చేస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం ఏంటని స్థానికులు వాహనదారులు వాపోతున్నారు. ప్రయాణికులకు ఇబ్బంది అవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉత్సాహంగా సాగిన పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

### క్రికెట్ మ్యాచును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

### జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

### విజేతగా నిలిచిన పోలీస్ టీం

గద్వాల నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ టీం వర్సెస్ ప్రెస్ టీంల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది సోమవారం రోజు జిల్లాలోని స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచును జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్,జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు,ప్రారంభించారు మొదటగా ఎస్పీ శ్రీనివాస్ రావు టాస్ వేయడం జరిగింది.టాస్ గెలిచిన జిల్లా ప్రెస్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు.మొదట బ్యాటింగ్ చేసిన జట్టు నిర్ణీత 12ఓవర్లకు 63పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు 8.5 ఓవర్లలో 64పరుగులు చేయడంతో విజయం సాధించింది.అనంతరం విజేత రన్నర్ జట్టులకు ట్రోఫీ లను జట్టు సభ్యులకు మెమెంటోలు బెస్ట్ బ్యాట్స్‌మన్ బెస్ట్ బౌలర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు ఎస్పీ శ్రీనివాస రావు అందజేశారు ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ పోలీసులు మీడియా సమాజానికి రెండు ముఖ్యమైన వర్గాలని మీడియా పోలీసులు సమాజంలో ఒకే లక్ష్యంతో పనిచేస్తారన్నారు.క్రీడలతో




మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని.ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపు%టతీ%తో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్‌పస్సి ఇన్స్పెక్టర్ రవి, గద్వాల్ సి ఐ శ్రీను, అలంపూర్ సి ఐ రవి బాబు, పి. సి. ఆర్ ఇన్స్పెక్టర్ సంపత్, ఆర్. ఐ వెంకట్, హరీఫ్, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యశాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించిన మంత్రి వాకిటి శ్రీహరి

గద్వాల నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, ఇతర జలాశయాల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమం పై సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్యశాఖ ప్రత్యేక కార్యదర్శి సవ్యసాచి ఘోష్, డైరెక్టర్ నిఖిలతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్ని జిల్లాల కలెక్టర్లు, మత్స్యశాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ సీజన్లో 7 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా వీటి పెంపకానికి రూ.123 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు చెప్పారు. ఇప్పటికే చేప పిల్లల కొనుగోలుకు టెండర్ ప్రక్రియ పూర్తయిన కొన్ని జిల్లాల్లో చేప పిల్లలను చెరువుల్లో వదులుతున్నట్లు చెప్పారు. మిగతా జిల్లాల్లోనూ ఈ కార్యక్రమం ఈనెల 20 లోగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మాంసాహారంలో చేపలు తినే వారి సంఖ్య పెరగాలంటే ప్రజలకు వీటి ప్రయోజనం గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జూరాల వంటి జలాశయాల



వద్ద చేపల స్టాల్స్, ఐస్ ప్లాంట్స్ ఏర్పాటుచేసి ఆక్వా కల్చర్ అభివృద్ధి చేస్తే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఆయా జిల్లాల్లోని స్థానిక శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులను చేప పిల్లలను నీటిలో వదిలే కార్యక్రమంలో పాలుపంచుకునేలా అధికారులు నిబంధనల ప్రకారం పనిచేయాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 30% చేప పిల్లలను చెరువుల్లో వదిలి రాష్ట్రంలోనే ముందున్నామని తెలిపారు. జిల్లాలో సుమారు రూ.2.50 కోట్ల నిధులతో 1.90 కోట్ల చేప పిల్లలను ఆయా చెరువుల్లో వదులుతున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 375 చెరువులు ఉండగా ప్రస్తుతం 236 చెరువుల్లో చేప పిల్లలను వదులుతున్నట్లు తెలిపారు. మిగతా చెరువుల్లోనూ నీటి లభ్యతపై ఇరిగేషన్ అధికారులతో స్పష్టత తీసుకొని, వాటిలోనూ చేప పిల్లల పెంపకానికి సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు టీ మత్స్య మొబైల్ యాప్ గురించి ఇప్పటికే జిల్లాలో అవగాహన కల్పించామని లబ్ధిదారులందరూ తమ వివరాలను ఇందులో నమోదు చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో రాజోలి, గట్టు, రేవులపల్లిలో చేపల మార్కెట్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా మత్స్యశాఖ అధికారిని షకీలా భాను, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల రోడ్డు ప్రమాదానికి బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలే బాధ్యులు

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



చేవెళ్ల,నవంబర్ 03 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల రోడ్డు ప్రమాదానికి టిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలే బాధ్యులుఅని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. చేవెళ్ల మండల పరిధి మిర్జాగూడ గేటు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై స్పందించిన ఆయన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సోమవారం జరిగిన ఈ ఘటన ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకూ రహదారి విస్తరణ ఏళ్ల తరబడి ఆగిపోవడంతోనే ప్రాణ నష్టం జరుగుతోందన్నారు. 2018లో గ్రీన్ ట్రిబ్యునల్ కేసు పెట్టకముందే, అప్పటి మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందని పేర్కొన్నారు. హైదరాబాదుకు సమీపంలోని హైవేలు విస్తరించగా, బీజాపూర్ నేషనల్ హైవే మాత్రం నిర్లక్ష్యానికి గురైందని ఆయన వ్యాఖ్యానించారు. 2017లో అనుమతులు తెచ్చానని చెప్పుకున్న బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఎందుకు రహదారి విస్తరణ నిలిచిపోయిందో సమాధానం చెప్పాలని జాన్ వెస్లీ ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉన్నందున, ఎన్జీటీలో కేసు వికెట్ చేయించి రహదారి విస్తరణ ప్రారంభించాల్సిన బాధ్యత ఆయనే చేపట్టాలని సూచించారు. కేంద్ర%–%రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి వెంటనే రహదారి పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. ప్రమాదంలో మృతులైన కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఆర్టీసీ టిప్పర్ యాజమాన్యం ద్వారా సరైన నష్టపరిహారం వసూలు చేయాలని, అనాథగా మారిన పిల్లల సంరక్షణ బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. పరామర్శ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డీజీ నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కాడిగళ్ల భాస్కర్, చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమారూర్ గ్రామంలో విద్యుత్‌కు అంతరాయం

## -అధికారులు స్పందించడతో ప్రజలు ప్రశంసనీయం





చిన్నంబావి నవంబర్ 03:(విజన్‌ఆంధ్ర): చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో నిన్న అర్ధరాత్రి నుంచి ఎస్సీ కాలనీలో ఆకస్మికంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక ప్రజలు విద్యుత్ అంతరాయం గురించి సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఎలక్ట్రిసిటీ శాఖ లైన్మెన్ ఈశ్వరయ్య,విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ఎస్సీ కాలనీలోని ట్రాన్స్ఫార్మర్ కాలిపోయినట్లు గుర్తించి అధికారులు తక్షణమే పాత ట్రాన్స్ఫార్మర్‌ను తొలగించి కొత్త ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వేగంగా స్పందించిన విద్యుత్ శాఖకు,గ్రామపంచాయతీ సిబ్బందికి స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ ఈశ్వరయ్య తో పాటు సిబ్బంది నరేష్, గ్రామ మల్టీపర్పస్ వర్కర్స్ ఎల్లయ్య,రామకృష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల కబ్జాలపై బీఆర్ఎస్ నిరసన హాస్యాస్పదం

**గత ప్రభుత్వ హయాంలోనే వందల ఎకరాల భూములు అన్యాక్రాంతం**

**- యూసఫ్**

**ప్రచార కోసమే నిరసనలు, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం**

**హైడ్రా అధికారులు పెద్దల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి -సిపిఐ డిమాండ్**





కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ భూముల కబ్జాలపై బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు హాస్యాస్పదమని సిపిఐ నాయకులు వ్యాఖ్యానించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు తమ పార్టీ నేతల అండతోనే వందల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసమే నిరసనలు చేస్తున్నారని విమర్శించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్, జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి లు షాపూర్‌నగర్ ఏఐటీసీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "బీఆర్ఎస్ నాయకులు నిజమైన చిత్తశుద్ధితో ప్రభుత్వ భూముల పరిరక్షణపై కట్టుబడి ఉంటే గతంలో తమ పాలనలో జరిగిన ఆక్రమణలపై కూడా మాట్లాడాలి అన్నారు. కేవలం రాజకీయ ప్రచారం కోసం నిరసనలు చేస్తే ప్రజలు నవ్వుకుంటారు" అని వ్యాఖ్యానించారు. హైడ్రా అధికారులు ప్రభుత్వ భూముల కబ్జాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. "గతంలో బీఆర్ఎస్ నాయకుల అండతో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురైన చోట మళ్లీ నిర్మాణాలు జరుగుతున్నాయంటే వాటి వెనుక గల కారణాలను ప్రజలకు వివరించే బాధ్యత హైడ్రా కమిషనర్ రంగనాథ్‌దే" అని యూసఫ్ తెలిపారు. కుత్బుల్లాపూర్ పరిధిలో పరికి చెరువు, చింతల చెరువు, ఏపీఎస్ఎఫ్‌సీ భూములు, జగద్గిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూములు వంటి కీలక ప్రభుత్వ భూములు ఇంకా ఆక్రమణల పర్వంలోనే ఉన్నాయని, వాటిని రక్షించడంలో హైడ్రా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆరోపించారు. పేద ప్రజల ఇళ్లపైనే కూల్చివేతలు చేస్తూ, అసలు పెద్ద ఆక్రమణదారులపై మాత్రం చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల రక్షణ కోసం సిపిఐ పార్టీ ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తుందని, హైడ్రా వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని యూసఫ్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా వాట్లంగారి దత్తు



బాన్సువాడ నవంబర్ 3 (విజన్ ఆంధ్ర). కామారెడ్డి జిల్లా తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా సోమవారం వాట్లంగారి దత్తు ని ఏకగ్రీవంగా ఏనుకున్నట్లు (టి ఎస్ ఎఫ్) తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మూడ్ నవీన్ కుమార్ ప్రకటన లో తెలిపారు. బాన్సువాడ ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నియామకం అయినా బాన్సువాడ వాట్లం గారి దత్తు మాట్లాడుతూ. ప్రభుత్వ ప్రయివేట్ విద్యాసంస్థల తో పాటు సంక్షేమ హాస్టళ్లను పటిష్టం చేస్తూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలనూ వెలికితీసి విద్యార్థులకూ పరిష్కారం అయేలా కృషి చేస్తాను అని ఆయన అన్నారు.(టి ఎస్ ఎఫ్) విద్యార్థి సంఘాని మరింత ముందుకు తీసుకెళ్లడానికి విద్యార్థులతో కలిసి పనిచేస్తాను అని ఆయన పేర్కొన్నారు. ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలనూ నాకు అప్పగించిన (టి ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మూడ్ నవీన్ కుమార్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రాజకీయ నాయకుల అండదండలతో ఆర్మీ భూములకే కన్నం వేసిన ఘనులు!

**సైన్యానికి కేటాయించిన భూమిలో అక్రమ వెంచర్ నిర్మాణం**

**-బిఆర్ఎస్ ఎమ్మెల్యే అనుచరులు కబ్జా పై ఆకుల సతీష్ ఆగ్రహం**

**సర్వే నెం.100 కొంపల్లిలోని 776 ఎకరాల ఆర్మీ భూమిలో 3.6 ఎకరాల భూమి కబ్జా**

**ఎమ్మార్వో, జిహెచ్ఎంసి అధికారులు మౌనం**


**- ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు**

**"దేశ రక్షణ భూములపై కన్నేశారంటే ఇది దేశద్రోహమే" -మండిపడ్డ ఆకుల సతీష్**

**"సైన్య భూములపై సైనికులే కాదు.. రాజకీయ నాయకుల దృష్టి!"**

**"ఆర్మీ భూమిలో వెంచర్ - టీఆర్ఎస్ నేతల భూదందాలు బహిర్గతం"**

**"దేశ రక్షణ భూములపై దాడి - ఆకుల సతీష్ ఆగ్రహం"**



కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (విజన్ ఆంధ్రా): దేశ రక్షణ కోసం కేటాయించిన ఆర్మీ భూములపైనా కొందరు రాజకీయ నాయకులు కన్నేశారన్న విషయం వెలుగులోకి వచ్చింది. కొంపల్లి గ్రామం (దుండిగల్ మండలం) పరిధిలో సర్వే నెంబరు 100లో ఉన్న 776 ఎకరాల ఆర్మీ ప్రభుత్వ భూమిలో 3.6 ఎకరాలను ఆక్రమించి అక్రమ వెంచర్ అభివృద్ధి చేస్తున్నారని ఆకుల సతీష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ు తుర్కపల్లి గ్రామ సర్వే నెంబరు 78లో చూపిస్తూ స్థానిక టీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద అనుచరుడు కిషన్ రావు, వారి కుమారులు ఈ భూమిని అక్రమంగా కబ్జా చేసి, దాదాపు ?100 కోట్ల విలువైన ప్లాట్లుగా మార్చారని ఆరోపించారు. "ఆర్మీ భూముల చుట్టూ సరైన ఫెన్సింగ్ లేకపోవడం వీరికి లాభమైంది అన్నారు. ఏజీపీఏ పత్రాలను ఆధారంగా చూపిస్తూ దుండిగల్ మండలం సర్వే 100లో భూమిని తాము సొంతంగా చేసుకున్నారు అని తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మించి, బీటీ రోడ్లు, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేశారని అన్నారు. జిహెచ్ఎంసి అనుమతులు లేకుండానే ఈ పనులు సాగుతున్నాయి," అని సతీష్ మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం జరిగిన ప్రజావాణి సమావేశంలో ఆయన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ు "ఆల్వాల్ మండల, దుండిగల్ రెవెన్యూ అధికారులు ఈ అక్రమాలకు సహకరించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద అండతోనే ఈ అక్రమాలు సాగుతున్నాయి అని పేర్కొన్నారు. ఈ భూములపై సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని తక్షణమే స్వాధీనం చేసుకోవాలి," అని విజ్ఞప్తి చేశారు. అలాగే, ఆకుల సతీష్ డిమాండ్ చేస్తూ ు "ప్రభుత్వ భూమిని తప్పుడు పత్రాలతో ఆక్రమించిన కిషన్ రావు కుటుంబ సభ్యులపై, సహకరించిన ఎమ్మెల్యేలపై, రెవెన్యూ అధికారులు మతిన్, ఆల్వాల్ ఎమ్మార్వో, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్‌పై శాఖాపరంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ రక్షణ కోసం కేటాయించిన ఆర్మీ భూములు కూడా ఆక్రమిస్తున్న వీరిని దేశద్రోహులుగా పరిగణించాలని ప్రజలు దీనిని గుర్తించాలి," అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, ఈశ్వర్ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# బయోసైన్సెస్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ పై అవగాహన సదస్సు



మంగపేట నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) : మండలంలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచాలని ఉద్దేశంతో మండలంలోని నాలుగు సెక్టార్ల రైతు వేదికలలో ఉద్యాన శాఖ కేఎన్ బయోసైన్సెస్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జిలకు అవగాహన సదస్సు నిర్వహించారు పామ్ ఆయిల్ మొక్క సాగు విధానం నీటి ఫర్టిలైజర్ యాజమాన్యం చీడపీడలు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ తదితర వివరాల గూర్చి ఉద్యాన శాఖ అధికారి లావణ్య ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు క్లుప్తంగా రైతులకు వివరించారు మరిన్ని వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణిచేశారు లావణ్య మాట్లాడుతూ ప్రతీ ధాన్యం కొనుగోలు సెంటర్ ఇంచార్జ్ తప్పనిసరిగా 20ఎకరాలు చేపించాలని అందుకు సంబంధించిన రైతు పొలం పట్టా వన్ బీ ఆధార్ బ్యాంక్ పాస్ బుక్ పాస్ ఫోటో (డాక్యుమెంట్స్) డిడి అమౌంట్ ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి అందజేయాలని చూచించారు మంగపేట రైతువేదికలో పీల్డ్ ఆఫీసర్ సాంబశివరావు మాట్లాడుతూ ఆసక్తి ఉన్న రైతులతోపాటు మిగతా వారికి సైతం అవగాహన కల్పించి సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు పామ్ అయిల్ వేసే ఆ పొలానికి నీరు రోడ్డు పట్టా తప్పనిసరిగా ఉండేలా చుడాలన్నారు మండలంలోని మంగపేట తిమ్మంపేట రాజుపేట కత్తిగూడెం రైతువేదికలలో అవగాహన సదస్సుకి సంబంధిత క్లస్టర్ ఏఈఓ లు ఎప్పిఓ జిసిసి,ఐకెపి మ్యాక్స్ పిఎసిఎస్ సెంటర్ ఇన్చార్జి లతోపాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ మర్కట శివలింగ ప్రతిష్ఠ, అయ్యప్ప పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ కృష్ణ



దుండిగల్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు శంభీపూర్ కృష్ణ , దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ బొడ్డురాయి వద్ద ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ మర్కట శివలింగ ప్రతిస్థాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంభీపూర్ కృష్ణ మాట్లాడుతూ, “శ్రీ మర్కట శివలింగ ప్రతిష్ఠ వంటి పుణ్యకార్యాలలో పాల్గొనడం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు. సమాజంలో భక్తి, శాంతి, ఐక్యత నెలకొనేందుకు ఇలాంటి మహోత్సవాలు ప్రేరణగా నిలుస్తాయి” అని తెలిపారు. అనంతరం ఆయన బౌరంపేట్‌లోని కీర్తి హెూమ్స్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. భక్తులతో కలిసి పూజలు నిర్వహించి స్వామి ఆశీస్సులు అందుకున్నారు. ఈ భక్తి కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేవకి లేడీస్ బ్యూటీ పార్లర్ & కన్సల్టెన్సీ సెంటర్ ఘనంగా ప్రారంభించిన...

## బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (విజన్ ఆంధ్రా): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్ పరిధి గార్డెన్ కాలనీలో దేవకి లేడీస్ బ్యూటీ పార్లర్, కన్సల్టెన్సీ అబ్రాడ్ జాబ్స్ %ఢ% ఎడ్యుకేషన్ సెంటర్ నూతనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా భరత్ సింహ రెడ్డి మాట్లాడుతూ, “ఇలాంటి సెంటర్లు మహిళలకు ఆత్మనిర్భరత సాధించడంలో, యువతకు విదేశీ ఉద్యోగాలు, విద్యావకాశాల దిశగా మార్గదర్శకత్వం కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయి” అన్నారు. సమాజ అభివృద్ధికి మహిళల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, వారికి తగిన ప్రోత్సాహం అందించాలన్నారు. సెంటర్ వ్యవస్థాపకులు వేణు మాట్లాడుతూ, బ్యూటీ పార్లర్ సేవలతో పాటు విదేశీ చదువులు, ఉద్యోగాలపై సమగ్ర కన్సల్టెన్సీ సేవలు




అందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, యువతీ యువకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ జన్మదిన వేడుకలు

## - బిజెపి పార్టీ నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు.



కోదాడ, నవంబర్ 03(విజన్ ఆంధ్ర) : కోదాడలో బిజెపి రాష్ట్ర నాయకులు మల్లె బోయిన అంజి యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం తమ నివాసంలో తన సోదరుడు బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వేడుకలకు పార్టీ నాయకులు స్థానిక మిత్రులు, యువకులు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు మాట్లాడుతూ. రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు ఓరుగంటి పురుషోత్తం, కటుకోజు నాగేంద్రచారి, వంగాల పిచ్చయ్య, నల్లా నాగేశ్వరరావు, గజ్జి రామమూర్తి, సుంకర లింగారెడ్డి, మారుతి కొండయ్య, భాగ్యరాజ్, సాయి, వెంకట్, రమేష్ తదితరులు పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ సర్వీస్ పాయింట్




మంగపేట నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) : మండలంలో యూనియన్ బ్యాంక్ సర్వీస్ పాయింట్ వినియోగదారుల సేవ కేంద్రాన్ని సొసైటీ కాంప్లెక్స్ లో సోమవారం యూనియన్ బ్యాంక్ మేనేజర్ శరత్ మాగ్నట్ కన్సల్టెన్సీ క్లస్టర్ చిరంజీవి తో కలసి నూతనంగా ప్రారంభించారు బ్యాంక్ మేనేజర్ శరత్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా సర్వీస్ పాయింట్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే బ్యాంక్ వినియోగ దారునికి ఎలాంటి సర్వీస్ అందించు చున్నామో అలాంటి సర్వీస్ లు అన్ని రకాల సేవలు సి ఎస్ పి ద్వారా వినియోగ దారులు పొందవచ్చు అని సేవలకు ఎలాంటి రుసుము చెల్లించ అవసరం లేదు ఇక నుండి మండల ప్రజలకు యూనియన్ బ్యాంక్ సేవలు సులభతరం అవ్వాలని బ్యాంక్ లలో గంటల తరబడి ఉండకుండా వినియోగదారులకు సౌలభ్యం కొరకు సర్వీస్ పాయింట్ సేవలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మిత్ర బండపెల్లి జయశ్రీ కుడుముల లక్ష్మి నారాయణ కొమరగిరి కేశవరావు సయ్యద్ హుస్సేన్ బండపెల్లి గోపి బుట్టో గడ్డం అనిల్ రవి పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో జహీరాబాద్ పార్లమెంటు సభ్యుడు



బాన్సువాడ నవంబర్ 3 (విజన్ ఆంధ్ర). జూబ్లీహిల్స్ 35 ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని బోరబండ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ తో ప్రచారంలో పాల్గొన్న బాన్సువాడ నియోజకవర్గం నాయకులు పీసీసీ డెలిగేట్ డా. కూనీపూర్ రాజారెడ్డి, కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, బాన్సువాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నేమాని రాఘవేంద్ర, సీనియర్ నాయకులు ఈర్వంత్ రావు పటేల్, గజ్జల సాయిలు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి



రేగొండ నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి జిల్లా డీఎస్పీ సంపత్ రావు ఆదేశాల మేరకు నవంబర్ 4 నుండి 8 వరకు జరగబోయే బుగ్గులోని వెంకటేశ్వర స్వామి జాతర బందోబస్తు ఏర్పాట్లను భూపాలపల్లి డీఎస్పీ శ్రీ సంపత్ రావు గారి నేతృత్వంలో సోమవారం జాతర స్థలాన్ని పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ సర్కిల్ సీఐ కరుణాకర్ రావు, చిట్యాల సర్కిల్ సిఐ శ్రీ మల్లేష్ యాదవ్, రేగొండ ఎస్ఐలు రాజేష్ మరియు త్రిలోక్‌లు పాల్గొన్నారు.

డీఎస్పీ మాట్లాడుతూ ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు జరగకుండా, ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఉమారామలింగేశ్వర ఆలయంలో

# ఆధ్యాత్మిక మహోత్సవం

విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో

పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి



దుండిగల్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ గ్రామంలో శ్రీ గణేశ, సుబ్రహ్మణ్య సహిత ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవం సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. అర్చకులు మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీర్వాదాలు అందించారు. దేవాలయ కమిటీ సభ్యులు భూపతి రెడ్డిని సన్మానిస్తూ మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో ఐక్యత, భక్తి భావాలను పెంపొందిస్తాయి అన్నారు. దేవాలయాల అభివృద్ధికి అందరి సహకారం అవసరం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు, సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు. దేవాలయ ప్రాంగణం మొత్తం వేదమంత్రాల నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# బెల్ తరోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పటిష్ట గస్తీ నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

తానూర్, నవంబర్ 03(విజన్ ఆంధ్ర): మండలంలోని బేల్ తరోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు పటిష్ట గస్తీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు, సోమవారం తానూర్ మండలం బేల్ తరోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైనందున పక్క రాష్ట్రం నుంచి పంట అమ్మేందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నందున, నిరంతరం పటిష్ట నిఘా ఉంచాలన్నారు, చెక్ పోస్ట్ గుండా జిల్లాలోకి ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు, వాహనాల వివరాల నమోదుకు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు, తనిఖీ చేసిన వాహనాల వివరాలకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని చెప్పారు,



ఈ తనిఖీలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌరసరఫరాల అధికారి రాజేందర్,తాసిల్దార్ మహేంద్ర నాథ్ వ్యవసాయ అధికారి మనీషా ,తానూర్ మండల ఏఈవోలు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# అతివలకు ఆదిలాబాద్ షీ టీం అండ

*హాట్స్పాట్ లలో ఆకస్మిక తనిఖీలు - గత నెలలో రెండు బాల్యవివాహాల నిలిపివేత.*

*పాఠశాల, కళాశాల విద్యార్థినిలకు సైబర్ క్రైమ్, మహిళల వేధింపులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు.*

*గత నెలలో 35 కళాశాలల, 9 గ్రామాలు సందర్శన- మహిళలు ఎలాంటి అత్యవసర పరిస్థితిలోనైనా డయల్ 100 లేదా 8712659953 నెంబర్ కి సంప్రదించవచ్చు.- జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాల నిర్వహణ - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .*

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 03, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అతివలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందం 24 గంటలు సేవలందిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు ఒక ప్రకటన విడుదల చేస్తూ గత నెలలో జిల్లా వ్యాప్తంగా 26 ఫిర్యాదులు అందగా అందులో 12 కౌన్సిలింగ్ కార్యక్రమాల ద్వారా మహిళలకు సేవలు అందించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 35 కళాశాలలను పాఠశాలలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు బాల్య వివాహాలు మరియు సైబర్ క్రైమ్ ద్వారా మోసపోతున్న సంఘటనలపై వివరించారు. జిల్లా వ్యాప్తంగా 101 హాట్స్పాట్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ మహిళల వేధింపులను అరికట్టడానికి తమ వంతు పాత్ర ను ఆదిలాబాద్ షీ టీమ్ బృందం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాట్స్పాట్ లో తనకి సందర్భంగా 19 రెడ్ హ్యాండెడ్ వ్యక్తులను పట్టుకొని కౌన్సెలింగ్ ద్వారా పెట్టి కేసుల ద్వారా అరికట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో షీ టీం పై నమ్మకంతో బాధితులు స్వయంగా సమాచారం అందిస్తూ ఉండడంతో రెండు బాల్యవివాహాలను నిలిపివేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఒక ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా షీ టీం బృందావన సభ్యులకు అతివల మోసపోతున్న మరియు బాధింపబడుతున్న సందర్భాలలో ముఖ్యమైనది పెళ్లికి మునుపు ప్రేమ పేరుతో కొందరు ప్రేమికులు ఫోటోలు వీడియోలు తమ సరదా కోసం తీస్తూ తదుపరి ప్రేమ విఫలమైన కారణంగా మహిళలకు బ్లాక్మెయిలింగ్ చేస్తూ, వేధింపులు చేస్తూ ఉండడం జరుగుతుందని వాటిపట్ల మహిళలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి చెడు మార్గంలో పయనించకుండా, సక్రమంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా షీ %జజ% టీం బృందం ఆదిలాబాద్ జిల్లా నందు 24 గంటలు సేవలందిస్తుందని దీనికి తోడు జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమైందని తెలిపారు. షీ టీం బృందాన్ని సంప్రదించాలంటే డయల్ 100 లేదా 8712659953 నంబర్కు సంప్రదించవచ్చని తెలిపారు. మహిళలకు జరుగుతున్న నేరాలపై అఘాయిత్యాలపై దోపిడీలపై ప్రత్యేకంగా జిల్లా షీ టీమ్ బృందం అందుబాటులో ఉంటుందని వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా పట్ల అవగాహనతో ఉండాలని, సోషల్ మీడియా లో ఉన్న వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు చేరకుండా నూతన పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. షీ టీం బృంద సభ్యులు బి సుశీల, వాణిశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భార్య చావుకు కారణం అయిన భర్తక 7 సంవత్సరాల జైలు శిక్ష 2500/ రూపాయాల జరిమాన

గద్వాల నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కట్నం కోసం శిక్ష 2500/ రూపాయల జరిమానా విధించిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ &సెషన్స్ కోర్టు మేజిస్ట్రేట్ ఎన్ ప్రేమలత నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అదనపుకట్నం కోసం భార్యను మానసికంగా శారీరకంగా వేధించి, ఆమె ఆత్మహత్య చేసుకునీ చనిపోయేలా కారణం అయిన భర్తకు 7 సంవత్సరాల జైలు శిక్ష 2500/ రూపాయాల జరిమాన విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్& సెషన్స్ కోర్టు మేజిస్ట్రేట్ ఎన్. ప్రేమలత సోమవారం రోజు తీర్పును వెల్లడించారు నేరం సంఖ్య: 47/2023 U/S 304-B , 498-A, IPC and sec 3&4 DP Ac అలంపూర్ పోలీస్ స్టేషన్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన జూపల్లి జ్యోతి W/o వెంకట రమణ వయసు -40 కూలం- చాకలి, అనే పిర్యాదు రాలు తేది 20/05/2025 నాడు అలంపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి నా పెద్ద కూతురు మల్లికవ రమ్య, వయసు 22 సం"ను అలంపూర్ మండలం సింగవరం -1 గ్రామానికి చెందిన చాకలి హరికృష్ణ S/O నాగరాజు, వయసు 24 సు?.కు ఇచ్చి తేది 27/03/2022 నాడు పెండ్లి చేసినాము పెళ్లి సమయంలో కట్నంగా 10 తులాల బంగారం ఇచ్చినాము. ప్రస్తుతం వారికి 6 నెలల బాబు కలడని,. పెండ్లి అయిన ఒక నెల రోజులు మాత్రమే భార్య భర్తలు మంచిగా ఉన్నారు. గత 3 నెలల నుండి మా అల్లుడు అదనపు కట్నంగా 2 తులాల బంగారం, 5 లక్షలు రూపాయల నగదు తీసుకుని రావాలని శారీరకంగా మానసికంగా



వేధిస్తున్నాడని నా కూతురు చెప్పగా మేము తేది 12/05/2023 నాడు సింగవరం గ్రామంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టినాము. అప్పుడు అందరి ముందు మంచిగానే చూసుకుంటానని చెప్పగా నా కూతుర్ని మా అల్లుడు దగ్గరనే వదిలి పెట్టి వచ్చినాము. ఈ రోజు అనగా తేది 20/5/2023 నాడు మధ్యానం సమయంలో మా అల్లుడు హరికృష్ణ మా ఇంటికి వచ్చి నీ కూతురు అగ్గిపుల్ల తో కాల్చుకునది అని చెప్పి అతని తో పాటు నన్ను కూడా తన బైక్ పై ఎక్కించుకుని సంగవరం గ్రామానికి వస్తుండగా తాంద్రపాడు దగ్గర మాకు ఎదురుగా అంబులెన్సులో నా కూతురును తీసుకుని వచ్చినారు. నేను వెంటనే అంబులెన్స్లో ఉన్న నా కూతురుని చూడగా కాలివ గాయాలతో ఉన్నది. నా కూతరును ఏమి జరిగింది అని అడుగగా నిన్న అనగా తేది 19/05/2023 నాడు రాత్రి 2గం.ఎ ల వరకు గొడువ పెట్టుకొని అదనపు కట్నం తీసుకు రావాలని వేధించినాడు. అలాగే ఈ ఉదయం నాతో గొడవ పడి తాను పనికి పోయి తిరిగి వచ్చే వరకు నువ్వు' ఉండ కూడదు, చచ్చిపో అని కొట్టినాడు. అందు కొరకు బాధ భరించ లేక ఈ రోజు తేదీ 20/05/23 మధ్యానం 2 గం? లకు నిప్పు అట్టించుకున్నానని తెలిపింది. వెంటనే కర్నూలు ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ కోలుకో లేక ఈ రోజు సాయంత్రం అందాజ 5:00 గం. లకు చనిపోయినది. కావున నా అల్లుడు హరి కృష్ణ అదనపు కట్నం కోపం నాకూతుర్ని శారీరకంగ మానసికంగా వేధించటం వలనే బాధను తట్టుకోలేక ఇంట్లో ఎవరు లేని సమయం. నిప్పు అంటించకుని చని పోయినది. నా కూతురి చావుకి కారణమైన మా అల్లుడు హరికృష్ణ పై చట్టరీత్య చర్య తీసుకొవాలని అలంపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై మహేందర్ కేసు నమోదు చెయ్యగా అప్పటి డి. ఎస్పీ రంగ స్వామి ఇన్వెస్టిగేషన్ చేసి విచారణ పూర్తి అయ్యాక కోర్టు లో చార్జి షీట్ వెయ్యడం జరిగింది. కోర్టు లో ట్రయల్స్ నడుస్తున్న సమయంలో డి.ఎస్పి శ్రీ వై. మొగిలయ్య పర్యవేక్షణలో అలంపూర్ సి ఐ రవి బాబు,అలంపూర్ ఎస్సై వెంకట స్వామి సాక్షులను పకడ్బందీగా బ్రీఫింగ్ చేసి తగిన చర్యలు తిసుకొని నేరస్తులను కోర్టులో ప్రవేశపెట్టగా పూర్వపరాలను విన్న లిగౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ కోర్టు మేజిస్ట్రేట్ శ్రీమతి ఎన్. ప్రేమలత గారులి నిందితుడు హరి కృష్ణ కు 7 సంవత్సరాల జైలు శిక్ష మరియు 2500/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన అధికారులు ఇన్వెస్టిగేషన్ అధికారి డిఎస్పీ మొగిలయ్య సీఐ రవి బాబు'ఎస్సై వెంకట స్వామి, పిపి లు వినోద్ కుమార్ మరి కోర్టు డ్యూటీ అధికారులు ఎస్సై జిక్కి బాబు, ఏ. ఎస్సై ప్రసాద్, కానిస్టేబుల్ మా బాషా లను జిల్లా ఎస్పీ శ్రీ టి.శ్రీనివాస రావు అభినందించారు.

# జూబ్లీహిల్స్‌లో ఉత్సాహంగా కాంగ్రెస్ ప్రచారం

**- నవీన్ యాదవ్ గెలుపు కోసం హనుమంత్ రెడ్డి నర్సిరెడ్డి బృందం గడప గడపకు పర్యటన**



కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పార్టీ నాయకులు ఉత్సాహభరితంగా ప్రచార కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సిరెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఏడవ బూత్ పరిధిలో గడప, గడపకు పర్యటిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అన్ని వర్గాల అభివృద్ధి దిశగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. నవీన్ యాదవ్ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టగల నిజాయితీ గల యువ నాయకుడని, అతని విజయమే ప్రజల విజయం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జేమ్స్, శ్రావణ్, 131వ డివిజన్ అధ్యక్షులు కుత్బుల్లాపూర్ మొహమ్మద్ జాకీర్, అలాగే పార్టీ కార్యకర్తలు, స్థానిక యువత పెద్ద ఎత్తున పాల్గొని నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రజలను కోరారు. ప్రచారం సందర్భంగా "జై కాంగ్రెస్ %-% జై నవీన్ యాదవ్" నినాదాలతో ప్రాంతం మార్మోగింది.



## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని...

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 03, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి ఇందిరమ్మ ఇళ్ళు, పెన్షన్లు, ఉపాధి, భూ భారతి వంటి విభాగాలకు చెందిన దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో దరఖాస్తులను సమీక్షించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించి, విద్యార్థులకు కలిపిస్తున్న వసతులను పరిశీలించాలని, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ, లబ్ధిదారులకు యాప్ ద్వారా మార్క్వౌట్, ఫోటో అప్‌లోడ్, చెల్లింపుల వివరాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి

**ప్రజా ఫిర్యాదులపై సత్వరమే స్పందించి విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశం.**

**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహణ.**

**జిల్లా నలుమూలల నుండి 38 మంది వచ్చిన ఫిర్యాదుదారులు**

**ఫోన్ ద్వారా సిబ్బందికి పరిష్కారం చూపాలని ఆదేశాలు**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 03 , (విజన్ ఆంధ్ర) సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం ఆదిలాబాద్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఓర్పుతో విని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఫిర్యాదు దారుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదుకు జవాబు దారి కలిగి ఉండాలని తెలిపారు. ప్రజల సమస్యల పట్ల ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించి దర్యాప్తును జరిపి, బాధితులకు న్యాయం జరిగే విధంగా విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి 38 మంది ఫిర్యాదుదారులు వచ్చి నేరుగా జిల్లా ఎస్పీకి తమ సమస్యలను విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ నేరుగా సమాచారం అందించాలన్న, సమస్యలను తెలియజేయాలన్న వాట్సాప్ ద్వారా 8712659973 నెంబర్ కు సంప్రదించవచ్చని, జిల్లా ఎస్పీ కి నేరుగా సమాచారం తెలియజేయవచ్చును. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలైన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన, గంజాయి, గుడుంబా లాంటి సమాచారం ఏదైనా తెలియజేయవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి పై రైతులు దృష్టి సారించాలి

**-సోయాకొనుగోలులను ప్రారంభించిను ఎమ్మెల్యే పాయల్ శంకర్**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 03 ,(విజన్ ఆంధ్ర ) పంటను అమ్ముకునేందుకు మార్కెట్ కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు చేపట్టాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారులకు సూచించారు. బేల, జైనథ్ మండల కేంద్రంల్లో సోమవారం సోయా కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా తూకం కాంట కు ప్రత్యేక పూజలు చేసి, పంటను తీసుకువచ్చిన తొలి రైతును శాలువాతో సత్కరించారు. పత్తి, సోయా సాగు కాకుండా ఇతర పంటల మార్పిడి పై రైతులు దృష్టి సారించాలని సూచించారు. రైతులు పండించిన పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, పలువురు బీజేపీ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో...జిల్లాలో మిగిలిన మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీ డ్రా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 03 ,( విజన్ ఆంధ్ర) : మొత్తం ఆరు దుకాణాల కేటాయింపులు ఈ కార్యక్రమంలో పూర్తయ్యాయి. ఎక్సైజ్ పాలసీ%-2025-%27 ప్రకారం మిగిలిన 6 షాపులకు టోకెన్ నంబర్లు కేటాయించి, దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ స్వయంగా లక్కీ డ్రా నిర్వహించారు. ప్రక్రియ మొత్తం ఫోటో, వీడియో రికార్డింగ్‌తో పూర్తి పారదర్శకంగా సాగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా కొనసాగిందన్నారు. డ్రాలో ఎంపికైన వారికి లైసెన్స్ ఫీజు చెల్లింపు సదుపాయాలను వేదికపైనే కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయగా, తగిన పోలీసు బందోబస్తు కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కే. రఘు రామ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, జిల్లా అధికారులు, మద్యం దుకాణాల దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## వైభవంగా తానూరు శ్రీ విఠలారుక్మాయి జాతర ఉత్సవాలు ప్రారంభం..

**-శతాబ్ది వెలుగుల 'అఖండ జ్యోతి' సాక్షిగా నేడు రథోత్సవం**

**-రేపు జాతర, మల్లయోధులకు భారీ కుస్తీ పోటీలు**



తానూర్, నవంబర్ 03 (విజన్ ఆంధ్ర): భక్తి, చారిత్రక వైభవానికి నిలయమైన నిర్మల్ జిల్లా, తానూరులోని శ్రీ విఠలేశ్వర ఆలయంలో విఠలారుక్మాయి జాతర ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి, మహారాష్ట్రలోని ప్రసిద్ధ పండరీపురం తరహాలో ఈ ఆలయం భక్తుల గుండెల్లో కొలువై ఉంది, వారం రోజులుగా జరిగిన అఖండ హరినామ సప్తాహం మంగళవారంతో ముగియగా, గ్రామమంతా ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోతోంది.

–తానూరు అఖండ జ్యోతి: శతాబ్దపు విశ్వాస దీపం

విఠలేశ్వరాలయం లో 1918లో తొలి ఏకాదశి రోజున వెలిగించిన అఖండ జ్యోతి నేటికీ ఆరని ఆరాధనా దీపంగా తానూర్ ప్రజల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం, ప్రతి సంవత్సరం ఆషాఢ పౌర్ణమి నుండి కార్తీక మాసం వరకు ఇది నిరంతరంగా వెలుగుతూనే ఉంటుంది, వందేళ్ల సాంప్రదాయంగా ప్రతి ఉదయం 4:30 గంటలకు జరిగే 'కాకడ హారతి' లో ఐదేళ్ల చిన్నారి నుంచి వృద్ధుల వరకు పాల్గొనడం ఈ గ్రామం యొక్క అద్భుతమైన భక్తి ఆత్మను ప్రతిబింబిస్తుంది.

– నేడు భక్తిశోభిత రథయాత్ర, మహా అన్నదానం

జాతర సందర్భంగా ఆలయాన్ని పూలు, రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు, రాత్రివేళ దీపాల కాంతితో విఠలేశ్వర ఆలయం అద్భుతమైన భక్తి సౌందర్యంతో మెరిసిపోతోంది.

??రథయాత్ర ఉత్సాహం:

మంగళవారం (నేడు) సాయంత్రం గరుడ, ఏనుగు, అశ్వం, హనుమ పల్లకులతో కూడిన విఠల రుక్మాయి దేవతల విగ్రహాలు గ్రామ పురవీధుల గుండా భక్తి శోభాయాత్రగా సాగుతాయి, రథోత్సవం కన్నుల పండుగ సాగుతుంది, భక్తుల రాత్రంతా దీపాల వెలుగులో జాగరణ చేస్తారు.

మహా అన్నదాన ప్రసాదం: రథయాత్ర సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే వందలాది భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

–రేపు జాతర, కుస్తీ పోటీలు ప్రధాన ఆకర్షణ

జాతర ఉత్సవంలో భాగంగా ప్రతి సంవత్సరం లాగే బుధవారం (రేపు) నిర్వహించే మల్లయోదుల కుస్తీ పోటీలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి, వివిధ ప్రాంతాల నుండి మల్లయోధులు ఈ కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి మల్లయోధులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుతారు, మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు సాగే ఈ పోటీల్లో ఆఖరి కుస్తీ విజేతలకు వెండి కడియాలుతో పాటు నగదు పారితోషికాలు అందజేయనున్నారు.

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

ఆలయ, వీడీసీ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో పోలీసులు, వాలంటీర్లు సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించారు.

# నష్టపోయిన పంటల వివరాలు సేకరిస్తున్న ఏఈఓ, రెవిన్యూ అధికారులు



చిగురుమామిడి,నవంబర్03 (విజన్ ఆంధ్ర):తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరి పంటలను వ్యవసాయ శాఖ అధికారులు అన్ని గ్రామాల్లో సర్వే చేస్తున్నట్లు మండల వ్యవసాయ

## - రైతు భరోసా యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు..

శాఖ అధికారి మల్లేశం తెలిపారు. రైతు భరోసా యాప్ ద్వారా జిపిఎస్ తో అనుసంధానించబడిన క్షేత్రస్థాయి ఫోటోల ద్వారా పంట నష్టాన్ని ఆన్లైన్లో నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.పంటలు నష్టపోయిన ప్రతి రైతు పంట క్షేత్రాలకు రెవెన్యూ,క్లస్టర్ వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు వారి లాగిన్ లో సర్వే వివరాలు అప్లోడ్ చేస్తారని పేర్కొన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు వ్యవసాయ శాఖ అండగా ఉండి వారి పంట క్షేత్రాలకు వెళ్లి ఆన్లైన్లో వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపుతారని ఏవో మల్లేశం తెలిపారు.రైతులు నష్టపోయిన పంట వివరాలను ఆయా గ్రామాల క్లస్టర్ ఏఈఓ లకు సమాచారం అందించాలని వారు కోరారు. గ్రామాల్లో పంట పొలాల వద్ద సర్వేలు జరుగుతున్నాయని రైతులు గమనించాలని కోరారు.

# రోడ్డు పక్కన నిలబడి ఉండగా డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి

## సామీర్పేట్ మండలంలోని దేవరయంజాల్లో విషాద ఘటన



పేట్ బషీరాబాద్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): దేవరయంజాల్ గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. పోలీసుల సమాచారం ప్రకారంతేదీ 03.11.2025 ఉదయం సుమారు 11.10 గంటల సమయంలో దేవరయంజాల్ గ్రామానికి చెందిన గౌడుగు బాలరాజు (వయసు 44), వృత్తి: ప్రైవేట్ జాబ్, ఇంటి నంబర్ 3-118 వద్ద నివసిస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం తన ఇంటి ముందు ఉన్న భవాని దయాగ్నస్టిక్ సెంటర్ వద్ద రోడ్డు పక్కన నిలబడి ఉండగా, తూముకుంట వైపు నుంచి దేవరయంజాల్ వైపుకు అతివేగంగా వస్తున్న డీసీఎం (నెంబర్ %ూూ 36 ఎ% 8614) డ్రైవర్ అజాగ్రత్తగా వాహనం నడపడంతో రోడ్డు పక్కన ఉన్న బాలరాజును గమనించకుండానే ఢీకొట్టాడు. బలంగా ఢీ కొట్టడంతో బాలరాజు ఎగిరి పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే రక్తస్రావమయ్యాడు. తక్షణమే స్థానికులు అంబులెన్స్లో గాయపడిన వ్యక్తిని గాంధీ హాస్పిటల్కు తరలించారు. అయితే మధ్యాహ్నం 12:28 గంటల సమయంలో వైద్యులు బాలరాజు మరణించినట్లు నిర్ధారించారు. మృతుడు ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఈ ఘటనపై మృతుడి భార్య మాధవి ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నూతన ఎస్సైని సన్మానించిన సిపిఐ నాయకులు..

గార్ల, నవంబర్ 3,(విజన్ ఆంధ్ర ):- గార్ల రక్షక భట నిలయంలో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి సాయికుమార్ ను సోమవారం సిపిఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి,శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, మండలంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రజలు,రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. శాంతి భద్రతల దృష్ట్యా గ్రామాలలో ప్రజలు కలిసి మెలిసి ఉండాలని, ఆన్లైన్ సైబర్ మోసగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్,మండల కార్యదర్శి జంపాల వెంకన్న, పోతుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల రోడ్డు ప్రమాదం హృదయవిదారకం

## - మృతుల కుటుంబాలకు అత్తిలి జగన్నాథ్ రెడ్డి సానుభూతి



చేవెళ్ల,నవంబర్ 03 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండల పరిధి మిర్జగూడ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తన హృదయాన్ని తీవ్రంగా కలచివేసిందని సామాజిక సేవకుడు అత్తిలి జగన్నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన 'విజన్ ఆంధ్ర'తో మాట్లాడుతూ... తాండూర్ డిపో ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొనడంతో చోటుచేసుకున్న ఈ భయానక ఘటనలో 20 మంది ప్రయాణికులు మృత్యువాత పడడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, వారి కుటుంబాలకు దేవుడు ధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలు, గాయపడిన వారిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నగరానికి పరిసర ప్రాంతంగానే ఉన్నప్పటికీ, చేవెళ్లలో అభివృద్ధి పేరుగానీ, రోడ్డు సదుపాయాలుగానీ తగినన్ని లేకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్ఘటనలు మళ్లీ జరగకుండా రహదారి పనులను శీఘ్రం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పట్నం వైద్యం పల్లెల్లో విస్తరింపజేయాలి-ఎస్సై పి .బాబు

## డాక్టర్లు నిరంతరం అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలి - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు -భూక్య మంజీ నాయక్

హుజూర్ నగర్ నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) పట్టణంలో జరిగే మెరుగైన వైద్యం పల్లెల్లో కూడా విస్తరింప చేయాలని మఠంపల్లి ఎస్సై పి. బాబు అన్నారు. సూర్యపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్ కేర్ హాస్పిటల్ ను సోమవారం మఠంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి.బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రయ్య, స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాలోతు సక్రు నాయక్, పిఎసిఎస్ వైఎస్ చైర్మన్ తో కలిసి హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మఠంపల్లి మండలంలో ఇంతా మెరుగైన సదుపాయాలతో అనుభవం ఉన్న డాక్టర్ షేక్.మైనుద్దీన్, షేక్.మస్తాని ఆధ్వర్యంలో సామాన్య ప్రజలకు అందుబాటులో లైఫ్ కేర్ హాస్పిటల్ ఏర్పాటు చేసినందుకు హాస్పిటల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

# పేదలపై ప్రతాపం... పెద్దలపై మౌనం!

కుతుబుల్లాపూర్, నవంబర్ 2 (విజన్ ఆంధ్ర):హైడ్రా అధికారులు పేదల ఇళ్లను కూల్చడంలో అత్యుత్సాహం, పెద్దల అక్రమాలను మాత్రం కనికరంగా చూస్తున్నారని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తీవ్రంగా విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామంలోని సర్వే నంబర్ 307లో ఉన్న ప్రభుత్వ భూములను సందర్శించారు. ఈ ప్రాంతంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన కుటుంబ సభ్యుల పేరుతో 11 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని వారు ఆరోపించారు.

**– హైడ్రా తీరుపై మండిపాటు**

ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ, "పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరో న్యాయమా?" అని ప్రశ్నించారు. 307 సర్వే నంబరులో పేదల 270 ఇళ్లను కూల్చిన హైడ్రా అధికారులు, గాంధీ కుటుంబం నిర్మించిన బారికేడ్లను మాత్రం మళ్లీ పునర్నిర్మాణం చేసుకునేందుకు అవకాశం ఇస్తే సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. "హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చి, అదే ప్రభుత్వ భూములను పెద్దలకు కట్టబెడుతున్నారు. పెద్దల పాలిట రక్షకులు, పేదల పాలిట భక్షకులుగా వ్యవహరిస్తున్నారు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



**– కాంగ్రెస్ పాలనలో ద్వంద్వ నీతి**

ఈ మేరకు బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చడంలో దురహంకారం ప్రదర్శిస్తూనే, పెద్దల అక్రమాలకు ఆశ్రయం కల్పిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరికెపూడి గాంధీ కుటుంబానికి చెందిన 11 ఎకరాల భూముల విలువ సుమారు రూ.1100 కోట్లు ఉంటుందని, పార్టీ మారినందుకు నజరానాగా ఈ భూములను కట్టబెట్టారని ఆరోపించారు.

ప్రభుత్వానికి హెచ్చరిక – భూములు స్వాధీనం చేసుకోవాలి ప్రభుత్వం వెంటనే గాంధీ కుటుంబం ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుని, అదే ప్రదేశంలో పేదలకు ఇళ్లను కట్టివ్వాలని

## అరికెపూడి గాంధీ కుటుంబం ఆక్రమించిన 11 ఎకరాల భూమిపై హైడ్రా నిర్లక్ష్యం

## "పెద్దల పాలిట రక్షకులు... పేదల పాలిట భక్షకులు" ు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తీవ్ర వ్యాఖ్యలు

బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.

జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పేదల వ్యతిరేక నిర్ణయాలను గమనించి, ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

**బిఆర్ఎస్ సీనియర్ నాయకుల సందర్శన**

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ , శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి , మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, సునీత లక్ష్మారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కూకట్పల్లి, శేరిలింగంపల్లి, కుతుబుల్లాపూర్ నియోజకవర్గాల బిఆర్ఎస్ నాయకులు భారీగా హాజరయ్యారు.




## ఈ నెల 12న జిల్లా కేంద్రంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం, ఐక్యత ర్యాలీ - ఎంపీ గోడం నగేష్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 03( విజన్ ఆంధ్ర) దేశ ఐక్యత కోసం మాజీ హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, దేశ ఐక్యతకు సర్దార్ పటేల్ చేసిన కృషి అపారమైనదని, ఆయన దూరదృష్టి, ధైర్యసాహసాల వల్లే భారత దేశం ఏకతా బంధంతో కట్టుబడి నిలిచిందని పేర్కొన్నారు. వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ నెల 12న జిల్లా కేంద్రంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం, ఐక్యత ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపీ తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, స్ఫూర్తి యువతలో అవగాహన కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవితం, సేవలను తెలుసుకోవడం నేటి తరం బాధ్యతగా భావించాలని ఆయన పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎన్‌వైకే యూత్ అధికారి శైలి బెలాల్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడుజరిగే సిఐటియు మండల మహాసభకు విస్తృత ప్రచారం



నేలకొండపల్లి నవంబర్3 విజన్ ఆంధ్ర ప్రతినిధి నేడునేల కొండపల్లిలో జరిగే సిఐటియు మండల మహాసభకు కార్మికులు, హమాలీలు, మధ్యాహ్న భోజన వర్కర్లు, అంగనవాడి, ఆశా కార్యకర్తలు, బిల్డింగ్ వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మహాసభ జయప్రదం కోరుతూ సోమవారం మండలంలోని రాజేశ్వరపురం, చెన్నారం, మోటాపురం తదితర గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించేందుకు ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చెరుకు శ్రీను, నాగయ్య, రవి, వీరయ్య, జ్యోతి, ఆంజనేయులు, భూక్య నాగేశ్వరరావు, బత్తిని వెంకటేశ్వరరావు, హసీనా, పుల్లారావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

### మండల స్థాయి పాఠశాల క్రీడలు ప్రారంభం

### మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు,



నేలకొండపల్లి నవంబర్3 విజన్ ఆంధ్ర ప్రతినిధి : క్రీడలు విద్యార్థుల్లో ప్రతిభా సామర్థ్యాలను వెలికి తీయడంతోపాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు, మండల తహసిల్దార్ బి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాల నందు మండల స్థాయి పాఠశాల క్రీడలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని, వికాసాన్ని కలిగించడంతోపాటు విద్యార్థుల మధ్య స్నేహపూర్వక సంబంధాలను పెంపొందిస్తాయన్నారు. ప్రస్తుత యాంత్రికమైన జీవన విధానంలో క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఎంతో దోహదం చేస్తాయన్నారు. గెలుపు ఓటములను విద్యార్థులు సమానంగా తీసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా 18 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటున్నారన్నారు. క్రీడా పాల్గొన్న విద్యార్థులకు పిఎంఆర్ ట్రస్ట్ వారు భోజన వసతి కల్పించడం అభినందనీయమన్నారు. బాలికలకు బాలురకు వేరువేరుగా కబడ్డీ, వాలీబాల్, కోకో విభాగాలలో రెండు రోజులపాటు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎర్రయ్య, ఎస్ ఎఫ్ స్ ప్రిన్సిపల్ ఎం చిన్నబాబు, ఎవర్ గ్రీన్ ప్రిన్సిపల్ ప్రసాద్, పీఈటీలు ఉజ్వల, అన్నపూర్ణ, రమాదేవి, రామకృష్ణ, గోపి, ప్రశాంత్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు పరిష్కారం దిశగా జీహెచ్ఎంసీ అడుగులు

### గాజులరమారం, కుత్బుల్లాపూర్ సర్కిల్స్‌లో ప్రజావాణి కార్యక్రమాలకు మంచి స్పందన




కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): పౌరుల సమస్యలను ప్రత్యక్షంగా విని వెంటనే పరిష్కరించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు కట్టుబడి ఉన్నారు. ఈ దిశగా గజులరామారం సర్కిల్-26, కుత్బుల్లాపూర్ సర్కిల్-25 పరిధిలో ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించగా, స్థానిక ప్రజలు చురుకుగా పాల్గొన్నారు. గజులరామారం సర్కిల్-26లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 14 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. వీటిలో ఇంజనీరింగ్ విభాగానికి 6, టౌన్ ప్లానింగ్ విభాగానికి 4, ఎలక్ట్రికల్ విభాగానికి 1, యూబీడీ విభాగానికి 1, శానిటేషన్ విభాగానికి 2 ఫిర్యాదులు అందాయి. ప్రతి దరఖాస్తుపై సంబంధిత అధికారులను సమీక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా కుత్బుల్లాపూర్ సర్కిల్-25లో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 6 దరఖాస్తులు అందాయి. వీటిలో ఇంజనీరింగ్ విభాగం - 3, శానిటేషన్ - 1, టౌన్ ప్లానింగ్ - 2 ఉన్నాయి. అధికారులు ప్రజల సమస్యలను శ్రద్ధగా విని తగిన పరిష్కార చర్యలు తీసుకునేందుకు కట్టుబడి ఉన్నారు. ప్రజల ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రతీ విభాగం ప్రత్యేక దృష్టి సారించాలని జీహెచ్ఎంసీ అధికారులు ఈ సందర్భంగా సూచించారు. పౌరులు తమ సమస్యలను ఈ వేదిక ద్వారా తెలియజేయడం ద్వారా నగర పాలనలో భాగస్వాములు కావచ్చని వారు అన్నారు.

# పట్టా పాసు పుస్తకం ఉన్న ప్రతి రైతు ఎరువు పంపిణీ కార్డును విధిగా తీసుకోవాలి

### పిఎసిఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య



హుజూర్ నగర్ నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) : పట్టా పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు ఎరువు పంపిణీ కార్డును విధిగా తీసుకోవాలని పిఎసిహెచ్ చైర్మన్ జవాజి రామచంద్రయ్య అన్నారు.

మఠంపల్లి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు సోమవారం కార్యవర్గ సమావేశం అధ్యక్షులు జవ్వాజి రామచంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మఠంపల్లి మండలంలోని రైతులందరికీ సంఘము ద్వారా ఎరువులు యూరియా పంపిణీ చేయుటకు సంఘం నందు ఎరువుల పంపిణీనీ సక్రమంగా చేయుటకు కార్డులను రైతులకు అందజేయుట కొరకు కార్యవర్గం తీర్మానించడం జరిగిందని, ఈ ఎరువుల పంపిణీ కార్డులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, మండలంలోని పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులు సంఘం నందు ఎరువుల పంపిణీ కార్డులను సోమవారం నుంచి అధికారులు రైతులకు అందజేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కార్డు కోసం తీసుకు రావలసిన పత్రాలు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ (1B),ఆధార్ కార్డు జిరాక్స్, ఫోటో తీసుకొనిరావాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు బానోతు బాబు నాయక్, సంఘ డైరెక్టర్లు పస్యరామ్ నరసమ్మ, భూక్యా లాస్య, పట్టేటి అంతోని, కుర్రె రామ నరసయ్య, సిఇఓ బత్తుల తిరుపతయ్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ధాన్యంకొనుగోలుకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఏ ఎం సి చైర్మన్ సీతరాములు



నేలకొండపల్లి నవంబర్3 విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని తగిన మద్దతు ధరను పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. సోమవారం మండలంలోని చెరువు మాదారం గ్రామంలో గాంధీ గ్రామ సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి 2389 రూపాయలు, కామన్ గ్రేడ్ రకానికి 2369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి ఎం రాధ, ఎంపీడీవో ఎం ఎర్రయ్య, రైతులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.